నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 4-1-2023 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 110 పేజీలు:6 వెల: రూ.1/-

మహిళా సాధికారతకు ఫూలే విశేష కృషి : మంత్రి గంగుల

హైదరాబాద్, జనవరి 3సమాజంలో అణగారిన వర్గాలు, మహిళా సాధికారతకు సావిత్రిబాయి ఫూలే విశేష కృషి చేశారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రభుత్వం బహుజన సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందని అన్నారు.

మహాత్మా పూలే పేరున 310 గురుకులాలతో పాటు విదేశీ స్కాలర్‌షిప్‌లను సైతం అందిస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున వేల కోట్ల విలువ చేసే స్థలాల్లో 41 కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తున్నామన్నారు. జనాభాలో అత్యధిక శాతం ఉన్న వెనుకబడిన వర్గాల సంక్షేమానికి వేల కోట్లను ఖర్చు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఫూలే స్ఫూర్తిని ఇక ముందూ కొనసాగిస్తామని అన్నారు.

కంటి వెలుగును కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, జనవరి 3ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందు చూపుతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరం కలిసి విజయవంతం చేద్దాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు.

తాత్కాలిక సచివాలయం బీఆర్‌కే భవన్ నుంచి వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అధ్యక్షతన నిర్వహించిన కంటి వెలుగు -2 రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేరుగా పాల్గొని మాట్లాడారు.

గ్రామాల్లో కంటి చూపు సమస్యతో బాధపడే వారి బాధలు తీర్చేందుకు సీఎం కేసీఆర్ ఎంతో ముందు చూపుతో కంటి వెలుగు అనే ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. మొదటి కంటి వెలుగు కార్యక్రమం చాలా విజయవంతమైందని స్పష్టం చేశారు. ఈసారి దానిని మించి విజయవంతం చేసేందుకు సర్పంచ్, ఉప సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, అధికారులు, డీఆర్‌డీఏ విభాగం వారు కలిసి పని చేయాలని సూచించారు. కంటి వెలుగు క్యాంప్‌లో మీరంతా పాల్గొనాలని ఆదేశించారు. కంటి వెలుగు నిర్వహించేందుకు గ్రామంలో కావాల్సిన వసతులు దగ్గరుండి కల్పించాలన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరినీ పంచాయతీ అధికారులు, నేతలు ఇంటికెళ్లి ఈ కార్యక్రమం దగ్గరకు తీసుకొచ్చి పరీక్షలు చేయించాలన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని మనం అందరం కలిసి విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో సమావేశం నిర్వహించి సమన్వయం చేసుకోవాలని దయాకర్ రావు సూచించారు.

మత్స్యకారుల సభ్యత్వ నమోదుకు స్పెషల్ డ్రైవ్ : మంత్రి తలసాని

హైదరాబాద్, జనవరి 3మత్స్యకారుల సభ్యత్వ నమోదుకు స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. మాసాబ్ ట్యాంక్ లోని కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి మాట్లాడారు. మూడు నెలలపాటు నిర్వహించే స్పెషల్ డ్రైవ్ లో లక్షా 30 వేల మందికి సభ్యత్వాలు కల్పించాలని లక్ష్యమని వెల్లడించారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్యకారుడికి సభ్యత్వాన్ని అందిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఉచితంగా చేప, రొయ్య పిల్లలను పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెరిగిన మత్స్య సంపద ఫలితాలను మత్స్యకారులకు పంపిణీ చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి ఆలోచనలతోనే మత్స్యరంగం ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు.

హకీంపేటలో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఆత్మహత్య

హైదరాబాద్, జనవరి 3 హకీంపేటలో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. హకీంపేట ఆర్మీ జంగల్‌లో కానిస్టేబుల్ చెట్టుకు వేలాడుతుండటాన్ని స్థానికులు గుర్తించి, పోలీసులకు సమచారం అందించారు. సీఐఎస్ఎఫ్ యూనిఫామ్‌లోనే కానిస్టేబుల్ ఉరేసుకున్నాడు.ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతుడిని రవీందర్‌గా గుర్తించారు. అనంతరం డెడ్‌బాడీని సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. జవహర్‌నగర్ పరిధిలో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న రవీందర్.. రెండేండ్ల క్రితం సస్పెండ్ అయినట్లు పోలీసులు వెల్లడించారు. రవీందర్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

చరిత్రలో నేటినిజం



సావిత్రిబాయి ఫూలే సేవలు చిరస్మరణీయం : సీఎం కేసీఆర్

హైదరాబాద్, జనవరి 3దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా భారత జాతికి ఆ మహనీయురాలు అందించిన సామాజిక సమానత్వ జ్ఞానాన్ని, చారిత్రక కృషిని సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. మహిళల సమాన హక్కుల సాధన కోసం సావిత్రిబాయి ఫూలే చేసిన కృషి మరువలేనిది అని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి సావిత్రిబాయి అందించిన స్ఫూర్తి నేటి తరం కొనసాగించాలన్నారు. దేశ ప్రగతి, సామాజిక అభివృద్ధికి సావిత్రిబాయి ఆలోచనలు ఆచరణయోగ్యమైనవి అని తెలిపారు. నవ సమాజ నిర్మాణానికి ఫూలే చేసిన సేవలు చిరస్మరణీయం అని సీఎం కేసీఆర్ కొనియాడారు.

కుల, లింగ వివక్షలతో కూడిన విలువలు, మూఢ విశ్వాసాలతో కునారిల్లుతున్న నాటి సమాజాన్ని, సమ సమాజం దిశగా నడిపించేందుకు సావిత్రిబాయి ఫూలే తన జీవితాన్ని ధారపోసిందని సీఎం అన్నారు. ఈ క్రమంలో భర్త జ్యోతిరావు ఫూలే ప్రోత్సాహం మహోన్నతమైనదని, నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సీఎం పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలు, మహిళల సమాన హక్కుల సాధన కోసం తాను ఎంచుకున్న మార్గంలో ఎన్నో ఛీత్కరింపులు అవమానాలు ఎదురైనా, మొక్కవోని దీక్షతో ప్రతిఘటిస్తూ సావిత్రిబాయి ముందుకు సాగారని, విద్వేషాలకు వ్యతిరేకంగా తన ఆశయాల సాధన కోసం దృఢ చిత్తంతో మహా సంకల్పంతో సావిత్రిబాయి పోరాడారని సీఎం కీర్తించారు. సావిత్రిబాయి ఫూలే స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని, మహిళల సమాన హక్కుల కోసం కృషి చేస్తున్నదని సీఎం తెలిపారు. ఈ దిశగా అనేక కార్యక్రమాలను సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, మహిళా సాధికారతను సాధించడంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం తెలిపారు.

సావిత్రీబాయి ఫూలే స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని, మహిళల సమాన హక్కుల కోసం కృషి చేస్తున్నదని సీఎం తెలిపారు. ఈ దిశగా అనేక కార్యక్రమాలను సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, మహిళా సాధికారతను సాధించడంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం తెలిపారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలి : మంత్రి హరీశ్‌రావు

నల్గొండ, జనవరి 3 రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్ల నియామకంతో పాటు మౌలిక వసతులు కల్పించిన దృష్ట్యా ప్రసవాల సంఖ్యను పెంచాలని ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అధికారులకు సూచించారు. మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ డిసెంబర్ 31న 950 మంది కొత్త డాక్టర్లను నియమించామని అన్నారు. డాక్టర్లలో 8 మందిని మర్రిగూడలో నియమించామని, డిజిటల్ ఎక్స్‌రే మిషన్, అంబులెన్స్‌ను ప్రారంభించామని వివరించారు. ఇంకా జనరేటర్ ఏర్పాటు, గైనకాలజిస్ట్ నియామకం, స్కానింగ్ మిషన్ మంజూరు చేయబోతున్నామని వెల్లడించారు.కేటరాక్ట్ ఆపరేషన్లు చేసేలా వసతులు కల్పిస్తామన్నారు. ఆసుపత్రుల్లో సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బోరుబావుల దగ్గర మీటర్లు పెట్టలేదని కేంద్రం రూ. 30 వేల కోట్లు ఆపిందని ఆరోపించారు.

కేంద్రం నిధులు ఆపినా, కరోనా వచ్చినా తెలంగాణలో సంక్షేమ పథకాలు ఆపలేదని పేర్కొన్నారు. ఈనెల 18 నుంచి కంటి వెలుగులో భాగంగా ఉచితంగా పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు ఇవ్వనున్నామని తెలిపారు. రెండు, మూడు రోజుల్లో గొల్ల కుర్మలకు గొర్రెల పంపిణీ ప్రారంభిస్తామని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీ లింగయ్య యాదవ్, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఆసుపత్రుల మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జనవరి 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు?

న్యూ డిల్లీ డిసెంబర్ 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఇటీవల ముగిసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి పార్లమెంటు సమావేశం కానుంది. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 6 వరకు పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని తెలుస్తోంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడతారని వార్తలు వస్తున్నాయి. 2023లో మొత్తం 8 రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. అలాగే 2024లో సార్వత్రిక ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రవేశపెట్టబోతున్న బడ్జెట్ సర్వత్రా ఆసక్తి రేపుతోంది. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ గానే ఉంటుందనే అంచనాలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. ఈ ఏడాది జరగబోయే 8 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను 2024కి సెమీ ఫైనల్ గా భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో నిర్మల ప్రవేశపెట్టబోయే బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ గానే ఉండబోతుందని అంటున్నారు.ముఖ్యంగా సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ లో పలు వరాలను ప్రకటిస్తారని అంచనాలు వెలువడుతున్నాయి. అలాగే వేతన జీవుల ఆదాయ పన్ను శ్లాబుల్లో మార్పులు ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం ఏడాదికి రూ. 2.50 లక్షల వరకు సంపాదించే ఆదాయంపై పన్ను చెల్లించనవసరం లేదు. దీన్ని నిర్మల సీతారామన్ రూ.ఐదు లక్షలకు చేరుస్తారని వార్తలు వస్తున్నాయి. అంటే రూ.5 లక్షల ఆదాయం వరకు ఆదాయ పన్ను వసూలు చేయరు.అలాగే వ్యవసాయం విద్య ఆరోగ్యం వంటి రంగాలకు సైతం భారీ కేటాయింపులు ఉంటాయని విశ్వసిస్తున్నారు. భారీ ఎత్తున బీజేపీ ప్రజల ఓట్లను కొల్లగొట్టేలా నిర్మల ఎలాంటి తాయిలాలను ప్రకటిస్తారనేది ఆసక్తికరంగా మారింది.ముఖ్యంగా వేతన జీవుల కోసం కీలక రాయితీలు మినహాయింపులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. వార్షిక ఆదాయం అయిదు లక్షల రూపాయల లోపు ఉన్న వారిని ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తారని వివరిస్తున్నారు.మరోవైపు ప్రతిపక్షాలు ఈ పార్లమెంటు సమావేశాల్లో ప్రజా సమస్యలపై తీవ్ర పోరాటం చేసే అవకాశం కనిపిస్తోంది. ఇంధన ధరలు గ్యాస్ ధరలు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల జీఎస్టీ రూపాయి విలువ పతనం వంటివాటిపై బీజేపీ ప్రభుత్వాన్ని ఇరుకుపెట్టడానికి సిద్ధమవుతున్నాయి. అలాగే సరిహద్దుల్లో చైనాను అడ్డుకోలేకపోవడం తదితర అంశాలపై అధికార పార్టీని ఇరుకునపెట్టేలా ప్రతిపక్షాలు వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాయి.

ఎంపీలు, ఎమ్మెల్యేలపై ప్రత్యేక ఆంక్షలు...సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు...

న్యూఢిల్లీ జనవరి 3 న్(ఎక్స్ ప్రెస్ న్యూస్); : వాక్ స్వాతంత్ర్యం హక్కు భారత రాజ్యాంగం ప్రకారం అందరికీ సమానమేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పార్లమెంటు సభ్యులు, మంత్రులు, శాసన సభ సభ్యులకు కూడా సామాన్య ప్రజానీకంతో సమానంగా ఈ హక్కు ఉంటుందని తీర్పు చెప్పింది. ప్రజా ప్రతినిధుల వాక్ స్వాతంత్ర్యం హక్కుపై అదనపు ఆంక్షలను విధించడం సాధ్యం కాదని వివరించింది. 2016 జూలైలో తన భార్య, కుమార్తె సామూహిక అత్యాచారానికి గురయ్యారని, ఈ కేసుపై విచారణను ఢిల్లీకి బదిలీ చేయాలని ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఓ వ్యక్తి పిటిషన్‌ను దాఖలు చేశారు. సామూహిక అత్యాచార బాధితులపై ఉత్తర ప్రదేశ్‌కు చెందిన నేత అజం ఖాన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని పిటిషనర్ కోరారు.

దీనిపై జస్టిస్ అబ్దుల్ నజీర్, జస్టిస్ ఏఎస్ బోపన్న, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వీ రామసుబ్రహ్మణ్యం, జస్టిస్ బీవీ నాగరత్న రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది.న్యాయవాది కలీశ్వరం రాజ్ పిటిషనర్ల తరపున వాదనలు వినిపిస్తూ, గతంలో వచ్చిన తీర్పులు కేవలం విద్వేష ప్రసంగాలపై మాత్రమే వచ్చాయని, చట్టసభల సభ్యుల కోసం ప్రవర్తన నియమావళి ఉండవలసిన అవసరం ఉందన్నారు.భారత రాజ్యాంగంలోని అధికరణ 19(1)(ఏ) ప్రకారం వాక్ స్వాతంత్ర్యం ప్రాథమిక హక్కు అని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం తన తీర్పులో పేర్కొంది. ఈ హక్కు ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులకు కూడా సమానంగా ఉంటుందని తెలిపింది. ప్రజా ప్రతినిధుల వాక్ స్వాతంత్ర్యంపై ఆంక్షలు రాజ్యాంగంలోని అధికరణ 19(2) ప్రకారం నిర్దేశించిన దానికి అతీతంగా ఉండకూడదని వివరించింది. ఈ ఆంక్షలు సమగ్రమైనవని, అందరికీ సమానంగా వర్తిస్తాయని తెలిపింది. ప్రభుత్వానికి లేదా ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించి ఓ మంత్రి చేసే ప్రకటనలు, వ్యాఖ్యలను ఆ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా చేసినట్లు ఆపాదించలేమని పేర్కొంది.ప్రభుత్వ పదవులను నిర్వహించేవారు సొంతంగా తమపై ఆంక్షలు విధించుకోవాలని రాజ్యాంగ ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది లిఖితపూర్వకంగా లేనటువంటి నిబంధన అని పేర్కొంది. చులకనతో కూడిన వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్తపహించాలని తెలిపింది. ఇది రాజకీయ, సామాజిక జీవనంలో ఉండాలని పేర్కొంది.జస్టిస్ బీవీ నాగరత్న ఇచ్చిన తీర్పులో, భావ ప్రకటన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్ర్యం ప్రజలకు చాలా అవసరమని, ప్రజలకు పరిపాలన గురించి సమాచారం బాగా తెలియాలని, పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, దీని కోసం ఈ హక్కులు అవసరమని తెలిపారు. అయితే ఇది విద్వేష ప్రసంగంగా మారకూడదన్నారు.ప్రజా జీవితంలో ఉన్నవారికి స్వయంగా విధించుకునే ప్రవర్తనా నియమావళి ఉండాలని చెప్పారు. ఓ మంత్రి అభిప్రాయాలు ప్రభుత్వ వైఖరిని, అభిప్రాయాలను ప్రతిబింబిస్తే, ప్రభుత్వంపై సమష్టి, ప్రత్యామ్నాయ బాధ్యతను మోపవచ్చునన్నారు. వాక్ స్వాతంత్ర్యం హక్కుపై అదనపు ఆంక్షలను తీసుకురావలసిన బాధ్యత పార్లమెంటుదేనని చెప్పారు. రాజకీయ పార్టీలు తమ సభ్యులు ప్రసంగించడానికి తగిన నియమావళిని రూపొందించడంపై ఆయా పార్టీలే పరిశీలించాలన్నారు. జస్టిస్ వీ రామసుబ్రహ్మణ్యం ఇచ్చిన తీర్పులో, వాక్ స్వాతంత్ర్యం, జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కులకు సంబంధించిన ప్రాథమిక హక్కుల పరిరక్షణ ప్రైవేటు వ్యక్తులకు, ప్రభుత్వేతర శక్తులకు కూడా వర్తిస్తుందని చెప్పారు. ప్రజల ప్రాథమిక హక్కులను ప్రైవేటు వ్యక్తులు ఉల్లంఘించినప్పటికీ, రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. వాక్ స్వాతంత్ర్యంపై రాజ్యాంగంలో పేర్కొన్న ఆంక్షలు మినహా, అదనంగా ఇతర ఆంక్షలను విధించలేమన్నారు.

దేవుడి అనుగ్రహంతో దేశంలో మార్పునకు కేసీఆర్ శ్రీకారం : స్పీకర్ పోచారం

జగిత్యాల, జనవరి 3ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దేవుడి ఆశీస్సులు ఉండడం వల్ల దేశంలో కూడా సుపరిపాలన అందించేందుకు శ్రీకారం చుట్టారని అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్పీకర్ పోచారం కుటుంబ సభ్యులు, మంత్రి కొప్పుల ఈశ్వర్ కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనం అనంతరం ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలనంతరం స్పీకర్ మీడియాతో మాట్లాడారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సేవకుడే కాకుండా దైవ సేవకుడు కూడా అని తెలిపారు. యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. మూడు లక్షల టన్నులతో రూ. 1213 కోట్ల ఖర్చుతో యాదాద్రి ఆలయాన్ని పునర్నిర్మించారని కొనియాడారు.

కొండగట్టు అభివృద్ధికి వందకోట్లు నిధులు ఇస్తున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు సుంకే రవిశంకర్, డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత ఉన్నారు. కొండగట్టు పర్యటనలో భాగంగా కరీంనగర్‌కు వచ్చిన స్పీకర్ దంపతులను మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు మర్యాద పూర్వకంగా ఆహ్వానించి సన్మానించారు.

ఆర్టీసీని మరింత బలోపేతం చేస్తాం : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 30 రానున్న రోజులలో ఆర్టీసీని మరింత బలోపేతం చేస్తామని రాష్ట్ర ఎక్సైజ్ ,క్రీడలు, సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీని వాస్ గౌడ్ అన్నారు .మంగళవారం మహబూబ్ నగర్ బస్సు డిపోనకు నూతనంగా కేటాయించిన సూపర్ లగ్జరీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడారు. మహబూబ్ నగర్ నుంచి హైదరాబాద్ మధ్య పటిష్టమైన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఆర్టీసీ ఉద్యోగులను కూడా ఇతర ఉద్యోగుల మాదిరిగా భరోసా కల్పించే విషయం ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని వెల్లడించారు.

నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఆర్టీసీలో అధునాతన సౌకర్యాలతో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పాటైనందున జిల్లాలో ఆర్టీసీని కూడా పటిష్ట పరిచనున్నట్లు వెల్లడించారు. సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ నిదర్శనమని, ప్రైవేటు వాహనాలలో ప్రయాణించడం సురక్షితం కాదని పేర్కొన్నారు.

మహబూబ్ నగర్ పట్టణంలో సిటీ బస్సులతో పాటు ,ఎలక్ట్రిక్ బస్సులను కూడా నడిపేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కే.సీ నర్సింహులు, జిల్లా రైతుబంధు అధ్యక్షులు గోపాల్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేశ్, రీజినల్ మేనేజర్ శ్రీదేవి, ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాత,ఇతర అధికారులు, ఆర్టీవో నరేశ్ కుమార్, డీఎస్పీ మహేశ్, ఆర్టీసీ నాయకులు జి ఎల్ గౌడ్ , జీఎస్ చారి తదితరులు పాల్గొన్నారు

హాష్ ఆయిల్ తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

హైదరాబాద్ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హాష్ ఆయిల్ తయారు చేస్తున్న ముఠాను నార్కోటిక్ ఎన్ఫోర్స్ మెంట్ వింగ్ అరెస్ట్ చేసింది. సంక్రాంతి పండుగ టార్గెట్‌గా హాష్ ఆయిల్ తయారు చేస్తున్నారు. ఈ కేసులో ప్రవీణ్ కుమార్ అనే సప్లైర్ అరెస్ట్ అయ్యాడు. మోహన్ యాదవ్, కల్యాణ్, సురేష్ అనే ముగ్గురు డ్రగ్ కంజూమర్స్ సైతం అరెస్ట్ అయ్యారు. 60 బాటిల్స్ హాష్ ఆయిల్, నాలువందల లీటర్స్ పెట్రోల్ ఈథర్ స్వాధీనం చేసుకున్నారు. పెట్రోలియం ఈథర్, గంజాయితో హాష్ ఆయిల్ తయారు చేస్తున్నారు. 15 మంది పెడ్లర్స్‌తో ప్రవీణ్‌కు సంబంధాలు ఉన్నాయని నార్కోటిక్ అధికారులు గుర్తించారు.

అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన బ్రెయిలీ

(04 జనవరి 'ప్రపంచ బ్రెయిలీ దినం' సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా దాదాపు ఒక బిలియన్ అంగవైకల్య జనులు ఆరోగ్య, విద్య, విధి నిర్వహణల్లో అసమానతలను ఎదుర్కొంటూనే, కడు పేదరికం, అనాదరణ, నిర్లక్ష్యం, వేదింపులు, మానవ హక్కుల ఉల్లంఘనలు, అసమానతలు, క్రూరత్వాలకు గురి అవుతున్నారు. అంగవైకల్య వర్గంలో అంధత్వం అత్యంత ప్రమాదకరమైనదిగా గుర్తించబడింది. కంటి చూపు లోపించిన అభాగ్యులకు దారి దీపంలా 'బ్రెయిలి లిపి' వరంగా మారడం చూస్తున్నాం. బ్రెయిలీ లిపి రూపశిల్పి "లూయిస్ బ్రెయిలీ" జన్మదినం సందర్భంగా ప్రతి ఏట 04 జనవరిన 'ప్రపంచ బ్రెయిలీ దినం' పాటించుట ఆనవాయితీగా మారింది. 04 జనవరిన ఐక్యరాజ్య సమితి తీర్మానంతో 2019 నుంచి ప్రపంచ బ్రెయిలీ దినం పాటిస్తున్నాం.

లూయిస్ బ్రెయిలీ అసాధారణ ప్రతిభ?:

04 జనవరి 1809న ఫ్రాన్స్‌లో గుర్రంపై స్వారీకి సంబంధించిన లెదర్ వ్యాపారి (హార్నెస్ షాప్) కుటుంబంలో జన్మించిన లూయిస్ బ్రెయిలీ 3-ఏళ్ల బాల్యంలో జరిగిన ప్రమాద కారణంగా చూపును కోల్పోవడం దురదృష్టకరం. కంటి చూపు కోల్పోవడంతో కారు చీకట్లు కమ్మిన కారణంగా నిరాశకు గురి కాకుండా తన గ్రామ పాఠశాలలో వినికిడి జ్ఞానంతో చదువుతూ చురుకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. తన ప్రతిభకు గుర్తుగా 10 ఏటనే స్కాలర్‌షిప్ పొంది, పారిస్‌లోని 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ బ్లైండ్ యూత్'లో చదవడం ప్రారంభించారు. 'చార్లెస్ బార్బియర్' సహకారంతో తన 15వ ఏటనే బ్రెయిలీ లిపిని ప్రవేశ పెట్టి ప్రపంచ అంధుల పాలిట జ్ఞాన దీపం వెలిగించారు. 1829లో లూయిస్ బ్రెయిలీ రచించిన 'మెథడ్ ఆఫ్ రైటింగ్ వర్డ్స్' పుస్తకం ప్రచురితం అయ్యింది. లూయిస్ బ్రెయిలీ 19వ ఏటనే ఉపాధ్యాయుడిగా నియమించబడ్డారు. కాలక్రమంలో బ్రెయిలీ లిపిని మరింత సరళంగా మార్పు చేస్తూ 1837లో తొలి బ్రెయిలీ లిపి పుస్తకం విడుదల చేశారు. నేడు ప్రపంచ అంధుల లిఖిత బ్రెయిలీ భాషగా లూయిస్ బ్రెయిలీ బహుళ ప్రచారం, ఆచరణ పొందడం ప్రారంభమైంది. కంటి చూపు మందగించిన లేదా అంధ వ్యక్తుల జ్ఞాన సమపార్జనకు దోహదపడుతున్న బ్రెయిలీ లిపి ద్వారా జ్ఞాన వెలుగులు నింపడం జరుగుతున్నది. బ్యాంకులు, కార్యాలయాలు, హోటళ్లు, ఆసుపత్రులు లాంటి రంగాల్లో బ్రెయిలీ లిపి సౌకర్యం నేటికీ అమలు కాక పోవడంతో అంధులకు ఎంపికలో స్వేచ్ఛ, ప్రాధాన్యత, సమానత్వం లభించడం లేదు.

బ్రెయిలీ లిపికి ప్రజాధరణ:

06 జనవరి 1852న లూయిస్ బ్రెయిలీ క్షయవ్యాధితో 43వ ఏట అమరుడయ్యారు. బ్రెయిలీ మరణించిన 2 ఏండ్ల అనంతరం మాత్రమే ఫ్రాన్స్‌లోని 'రాయల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్లైండ్ యూత్' విద్యార్థులకు బ్రెయిలీ లిపిలో బోధనలు ప్రారంభించారు. 1916 తరువాత అమెరికాలో కూడా అంధుల పాఠశాలల్లో బ్రెయిలీ భాషతో బోధనలు ప్రారంభమైనాయి. నేడు బ్రెయిలీ లిపి అత్యంత ప్రచారంలోకి రావడంతో ఏటియం, ఎలివేటర్స్, కాలిక్యులేటర్స్, రూబిక్స్ క్యూబ్, వాచెస్ లాంటి పలు రంగాల్లో బ్రెయిల లిపి వాడబడుతున్నది. బ్రెయిలీ లిపిలో కాగితపు గ్రిడ్లపై ఆరు డాట్స్‌ను 64 రకాల సంయోగాలతో వ్రాయడం జరుగుతుంది. దీని ద్వారా అంధులు స్పర్శ జ్ఞానంతో చదవడం, రాయడం వీలు కలిగింది. అంధులకు బ్రెయిలీ లిపిని అందుబాటులోకి తేవడం, సకల సౌకర్యాలు కలిగిన అంధుల పాఠశాలలు నెలకొల్పడం, బ్రెయిలీ లిపిలో పుస్తకాలు ముద్రించడం, అంధులకు టేప్ రికార్డ్‌లు, ఆడియో పాఠాలు అందించడం జరుగుతున్నాయి.

వివేకానందుడు, శ్రీనివాస రామానుజన్ లాంటి తక్కువ జీవితకాలం జీవించిన ప్రపంచ స్థాయి మేధావుల సరసన లూయిస్ బ్రెయిలీ కూడా నిలిచి ప్రపంచ అంధులకు అక్షర చూపును అందించి 43 ఏండ్లకే అమరుడై, నిత్య ప్రేరకుడై, మన గుండెల్లో పదిలంగా జీవించే ఉన్నారు. ప్రపంచ అంధులలో జ్ఞానకాంతులు నింపిన లూయిస్ బ్రెయిలీ జీవితం మనందరికీ మార్గదర్శనం చేయాలి.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

వార్షిక సాధారణ సమావేశాని కి అధ్యక్షత వహించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 3:నెహ్ రూ రూ మెమోరియల్ మ్యూజియమ్ ఎండ్ లైబ్రరీ (ఎన్ఎమ్ఎమ్ఎల్) సొసైటీ యొక్క వార్షిక సాధారణ సమావేశాని కి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు. సమావేశం సాగిన క్రమం లో పరిశోధన ను, యువత లో పాండిత్యాన్ని ప్రోత్సహించడం తో పాటుగా చరిత్ర ను మరింత ఆసక్తిదాయకం గా మలచడం పై శ్రద్ధ వహించాలంటూ ఆయన నొక్కిచెప్పారు. ప్రధాన మంత్రి-సంగ్రహాలయ అంటే యువతీ యువకుల లో మరింత లోకప్రియత్వం అలవడేటట్లుగా తీర్చిదిద్దే ఉపాయాలపైన కూడా ప్రధాన మంత్రి చర్చించారు.

"ఎన్ఎమ్ఎమ్ఎల్ సొసైటీ తాలూకు వార్షిక సాధారణ సమావేశాని కి అధ్యక్షత వహించాను. పరిశోధన ను, యువత లో పాండిత్యాన్ని ప్రోత్సహించడం మరియు చరిత్ర ను మరింత ఆసక్తిదాయకం గా మలచడం పై శ్రద్ధ తీసుకోవాలని స్పష్టంచేశఆను. ప్రధాన మంత్రి-సంగ్రహాలయ యువత లో మరింత ఆదరణ కు పాత్రం అయ్యేటట్లు చూడడం కోసం అనుసరించవలసిన ఉపాయాల పైన కూడా చర్చించాను." అని పేర్కొన్నారు.

ఢిల్లీలో అందుబాటులోకి మరో 50 ఎలక్ట్రిక్ బస్సులు

న్యూఢిల్లీ, జనవరి 3:కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఐ) ప్రారంభించిన ఫేమ్ ఎఎ పథకం కింద నగరాలు/ ఎస్టీయులు/ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు 3,538 ఎలక్ట్రిక్ బస్సుల కోసం సరఫరాకు ఆర్డరు చేశాయని కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి డాక్టర్ మహేంద్ర నాథ్ పాండే తెలిపారు. ఈ ఆర్డరు చేసిన మొత్తం 3,538 ఎలక్ట్రిక్ బస్సులలో 2 జనవరి 2023 నాటికి మొత్తం 1,716 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయని వివరించారు. ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం కోసం 400 ఎలక్ట్రిక్ బస్సులు; ఇంట్రా సిటీ కార్యకలాపాల కోసం ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ (డీటీసీ)కి 300 ఎలక్ట్రిక్ బస్సులు మరియు చివరి మైల్ కనెక్టివిటీ కోసం ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్సీ)కి 100 ఎలక్ట్రిక్ బస్సులు ఆగస్టు 2019 నెలలో మంజూరు చేయబడ్డాయి. జనవరి 15, 2020లోగా సరఫరా ఆర్డర్‌లను అందించాలని కోరుతూ విజయవంతమైన బిడ్డర్‌లకు డీఎంఆర్సీ, డిసెంబర్ 2019లో సరఫరా ఆర్డర్ ను జారీ చేసింది. అయితే ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (డీటీసీ) మార్చి 2021లో మాత్రమే సరఫరా ఆర్డర్ ను జారీ చేసింది. డీటీసీకి ఈ తరహా బస్సుల అందుబాటు సులభతరం చేయడానికి గాను ఎంహెచ్ఐ ఢిల్లీకి కాలుష్య రహిత ప్రపంచ స్థాయి రవాణా వ్యవస్థను అందించడానికి ప్రత్యేక సందర్భంలో డీటీసీ 31 మార్చి 2021 నాటికి సరఫరా ఆర్డర్ యొక్క చివరి తేదీని పొడిగించింది.

డీటీసీ మొత్తం 250 బస్సులు ఇప్పటికే అందుబాటులోకి తేవడం జరిగింది. తాజాగా మిగిలిన 50 బస్సుల్ని ప్రారంభించబడ్డాయి. డీటీసీకి 300 ఎలక్ట్రిక్ బస్సులను అందించడానికి ఎంహెచ్ఐ నిబద్ధత నెరవేరింది. ఈ 300 ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా డీటీసీకి రూ.165 కోట్ల మొత్తాన్ని అందించింది.

పల్లె ప్రగతితో గ్రామాల్లో అద్భుత ఫలితాలు.. ఎమ్మెల్యే అరూరి

వరంగల్, జనవరి 2రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో పారిశుద్యం, పచ్చదనంతో పాటు ఆరోగ్య తెలంగాణ నిర్మించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని, పల్లె ప్రగతితో గ్రామల్లో అద్భుత ఫలితాలు వస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. పర్వతగిరి మండలం వడ్లకొండ, కల్లెడ, ముంజాలకుంట తండా గ్రామాల్లో సుమారు రూ. 3కోట్ల 60లక్షలతో చేపట్టిన వైకుంఠ దమాలు, పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డ్, రైతు వేదికలు, క్రీడా ప్రాంగణం, ఆరోగ్య కేంద్రం, మహిళా భవనం అంతర్గత సిసి రోడ్లు వంటి పనులను ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. దీనిలో భాగంగా ప్రతీ నెలా గ్రామ పంచాయితీలకు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమంతో ఇప్పటికే గ్రామాల్లో ఘననీయమైన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని తెలిపారు. రైతు బందు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్ వంటి అనేక ప్రజా సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఇంటికి అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద నోట్లు రద్దయిన.. ఇప్పటికీ క్యాషే కింగ్..!

న్యూ డిల్లీ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్):ఆరేళ్ల క్రితం బీజేపీ సర్కార్ పెద్ద నోట్లను రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అప్పటి వరకు చెలామణిలో ఉన్న కరెన్సీలో నగదు వాటానే అధికంగా ఉండేది. ఇందులో 86శాతం వెయ్యి.. ఐదొందల నోట్లేదే ఎక్కువ వాటా. అయితే ప్రధాని మోదీ తీసుకున్న ఒకే ఒక్క నిర్ణయంతో పెద్ద నోట్లన్నీ రద్దయిన సంగతి తెల్సిందే..!అయితే పెద్ద నోట్ల రద్దు నాటితో పోలిస్తే ప్రస్తుతం జనం దగ్గర ఉన్న నగదు ఎక్కువని గణాంకాలు చెబుతుండటం విశేషం. పెద్ద నోట్ల రద్దుకు ముందు చెలామణిలో ఉన్న కరెన్సీ విలువ 17.74 లక్షల కోట్ల రూపాయలు కాగా పెద్ద నోట్ల రద్దుతో వీటి విలువ ఏకంగా తొమ్మిది లక్షల కోట్లకు పడిపోయింది

.కాగా 2022 డిసెంబర్ 23 నాటికి దేశంలో చెలామణిలో ఉన్న కరెన్సీ విలువ 32.42కోట్ల లక్షలకు చేరిందని ఆర్బీఐ గణంకాలు చెబుతుండం గమనార్హం. అప్పట్లో రద్దయిన నోట్లను మార్చుకోవడానికి కేంద్రం 52 రోజుల గడువు ఇవ్వగా ఆలోపే రూ.15.3 లక్షల కోట్ల పెద్ద నోట్లు బ్యాంకుల్లో జమయ్యాయి. సుమారు 99.3 శాతం పెద్ద నోట్ల వెనక్కి వచ్చాయని ఆర్బీఐ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పెద్ద నోట్ల రద్దుతో ప్రభుత్వం ఏం సాధించిందనే ప్రశ్నలు తలెత్తాయి. పెద్దనోట్ల రద్దు తర్వాత ఆర్బీఐ కొత్త 2వేల నోట్లను ప్రవేశపెట్టింది. అలాగే 500 రూపాయల నోట్లను సరికొత్తగా తీసుకొచ్చింది. వెయ్యి నోటు మాత్రం మళ్లీ ప్రవేశపెట్టలేదు. ఈ క్రమంలోనే భారత్ లో డిజిటల్ పేమెంట్స్ వైపు ప్రజలు మొగ్గుచూపారు. ప్రస్తుతం ప్రపంచంలోనే ఇండియా డిజిటల్ పేమెంట్స్ లో అగ్రస్థానంలో ఉంది. మరోవైపు నగదు చెలామణిలోనూ అంతకంతకు పెరుగుతుందని గణంకాలు చెబుతున్నాయి. 2015-16 ఏడాదిలో నగు చెల్లింపుల వాట 88 శాతం కాగా అది 2021-22 నాటికి 20 శాతం మేర తగ్గింది. 2026-27 నాటికి 11 శాతానికి పరిమితం కానుందని ఆర్బీఐ అంచనా వేస్తోంది. అలాగే 2015-16లో 11.26 శాతం ఉండగా 2021-22 నాటికి 80 శాతానికి పెరిగింది. 2026-27 కల్లా ఈ వాటా 88 శాతానికి చేరుకునే అవకాశం ఉందని ఆర్బీఐ అంచనా వేసింది.

పర్యాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వ రంగ బొగ్గు/లిగ్నైట్ సంస్థలు

న్యూఢిల్లీ, జనవరి 3:పర్యావరణ సమతుల్యాన్ని రక్షించి ప్రజలు, ప్రకృతి, అడవులు, వన్యప్రాణుల మధ్య సంబంధ బాంధవ్యాలు కల్పించేందుకు బొగ్గు మంత్రిత్వ శాఖ ఎకో పార్కులను అభివృద్ధి చేస్తోంది. నిక్షేపాలు పూర్తిగా అడుగంటి పోవడంతో మైనింగ్ కి పనికిరాకుండా పోయిన ప్రాంతాలను ఎకో పార్కులు, వాటర్ స్పోర్ట్స్ కేంద్రాలు, భూగర్భ మైన్ పర్యాటక ప్రాంతాలు, సహస పర్యాటక కేంద్రాలు, పక్షులను వీక్షించే ప్రాంతాలుగా అభివృద్ధి చేయడానికి బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రణాళిక రూపొందించింది. ఈ కేంద్రాల ద్వారా ఆదాయం ఆర్జించడానికి, ప్రజలకు వినోదం కల్పించడానికి, స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడానికి అవకాశం ఉందని పర్యాటక శాఖ గుర్తించింది.

ఎకో పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా మధ్యప్రదేశ్‌లో రెండు ప్రాజెక్టులను అభివృద్ధి చేసింది. సింగ్రౌలీలో ముద్వానీ డ్యామ్ ఎకో-పార్క్ ను నార్తర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, డోలలో అనన్యవాటికా ఎకో-రిస్టోరేషన్ పార్క్ కమ్ పిట్ లేక్ ను సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ అభివృద్ధి చేశాయి.

సింగ్రౌలి లోని ముద్వానీ డ్యామ్ ఎకో-పార్క్ 84,000మీ2 విస్తీర్ణం లో విస్తరించి ఉంది. వృక్షరోపన్ అభియాన్ 2021 సందర్భంగా పార్కును ప్రారంభించారు. ప్రకృతి అందాలకు నెలవైన ముద్వానీ డ్యామ్ ఎకో-పార్క్ ప్రశాంతమైన ప్రదేశం. అయితే, ఇది నగరానికి దగ్గరగా ఉంది.

జయంత్ ప్రాంతంలో ముద్వాని డ్యామ్ ఎకో-పార్క్ ఏర్పాటయింది. అందమైన వాటర్ ఫ్రంట్, నడక ప్రాంతాలు , పిల్లల క్రీడల ప్రాంతం, రెస్టారెంట్లు మరియు స్థానిక ఉత్పత్తుల దుకాణాలు కూడా ఈ ఎకో-పార్క్‌లో భాగంగా ఏర్పాటయ్యాయి. పార్క్‌లో విశ్రాంతి మరియు సౌకర్యం కోసం సరస్సు పక్కన అన్ని సౌకర్యాలతో ఒక ప్రాంతం అభివృద్ధి చేయబడింది. ముద్వానీ డ్యామ్ ఎకో పార్కును ఏటా నగటున 25,000 మంది సందర్శిస్తున్నారు.

గాలిని శుద్ధి చేయడం, కాలుష్య నివారణ, నేల కోతను నివారించడం, పర్యావరణ అభివృద్ధికి ముద్వానీ డ్యామ్ ఎకో పార్క్ సహాయపడుతుంది

మధ్యప్రదేశ్‌లోని డోలాలో ఉన్న రాజ్‌నగర్ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ సెక్టార్ "ఆ" లో పాడుబడిన ూః డంప్‌ను పునరుద్ధరించి "అనన్యవాటికా" ఎకో-రిస్టోరేషన్ పార్క్ కమ్ పిట్ లేక్ అభివృద్ధి చేయబడింది.

50 ఎకరాల విస్తీర్ణంలో పిట్-లేక్/వాటర్ బాడీ మరియు 6 ఎకరాల విస్తీర్ణంలో తోట ఉంది. ఓపెన్ కాస్ట్ మైనింగ్ ప్రాజెక్ట్‌లో పునరుద్ధరణ మరియు స్థిరమైన అభివృద్ధికి ఇది ఉత్తమ ఉదాహరణలలో ఒకటి. ఈ పార్క్‌లో మామిడి, మందారం, అలంకారమైన తాటి, తీపి నిమ్మ, దానిమ్మ, పియర్, గూస్‌బెర్రీ, బెర్రీలు, రేగు, వెదురు మరియు ఇతర మూలికా మొక్కలు ఉన్నాయి.

ఎకో పార్క్ అభివృద్ధి చెందుతున్న వృక్షజాలం తో ఈ ప్రాంతం పర్యావరణ పునరుద్ధరణ సాధ్యమయ్యింది. వలస వచ్చే సైబీరియన్ క్రేన్‌ల వంటి విదేశీ పక్షులను ఆశ్రయం ఇస్తున్న పార్కు భూమి జీవ పునరుద్ధరణ మరియు నేల-స్థిరీకరణ సాధ్యం చేసింది.

అదనంగా 19 ఫస్ట్ మైల్ కనెక్టివిటీ (ఎఫ్ఎంసి) ప్రాజెక్టులను చేపట్టనున్న బొగ్గు మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, జనవరి 3:కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్), ఎస్‌సిసిఎల్ కోసం బొగ్గు మంత్రిత్వ శాఖ 330 మిలియన్ టన్నుల (ఎంటి)ల సామర్థ్యంతో అదనపు 19 తొలి మైలు అనుసంధానం (ఎఫ్ఎంసి) ప్రాజెక్టులనుచేపట్టనుంది. ఈ ప్రాజెక్టులను ఆర్థిక సంవత్సరం 26-27 నాటికి అమలు జరుగనున్నాయి.

మంత్రిత్వ శాఖ 526 ఎంటిపిఎ సామర్థ్యం, రూ. 18000 కోట్ల పెట్టుబడితో 55 ఎఫ్ఎంసి ప్రాజెక్టులు (44- సిఐఎల్, 5 - ఎస్‌సిసిఎల్ ద 3 - ఎన్ఎల్‌సిఐఎల్) ను చేపట్టింది. ఇందులో 95.5 ఎంటిపిఎ సామర్థ్యంతో ఎనిమిది ప్రాజెక్టులను ప్రారంభించగా, మిగిలినవి ఆర్థిక సంవత్సరం 2025లో ప్రారంభించనున్నారు.

భవిష్యత్తులో సమర్థవంతమైన, పర్యావరణ అనుకూలమైన బొగ్గు తవ్వకం, తరలించేందుకు, మంత్రిత్వ శాఖ బొగ్గు గనుల సమీపంలో ఉన్న రైల్వేసైడింగ్స్ ద్వారా ఫస్ట్ మైల్ కనెక్టివిటీ, బొగ్గు క్షేత్రాలలో రైల్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం సహా నేషనల్ కోల్ లాజిస్టిక్ ప్లాన్ (జాతీయ బొగ్గ వ్యూహ ప్రణాళిక)ను అభివృద్ధి చేసేందుకు పని చేస్తోంది.

ఆర్థిక సంవత్సరం 25కు 1.31 బిలియన్ టన్నుల బొగ్గును, ఆర్థిక సంవత్సరం 30 నాటికి 1.5 బిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని బొగ్గు మంత్రిత్వ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో, తక్కువ ఖర్చుతో కూడిన, వేగవంతమైన, పర్యావరణ అనుకూల పద్ధతిలో బొగ్గు రవాణాను అభివృద్ధి చేయడం ముఖ్యం.

ఎఫ్ ఎంసి కింద యాంత్రిక బొగ్గు రవాణాను, లోడింగ్ వ్యవస్థను అధునాతనం చేసేందుకు చర్యలు చేపట్టడమే కాక, గనులలో బొగ్గును రవాణా చేసేందుకు రోడ్డు రవాణాను తొలగించేందుకు సమగ్ర విధానాన్ని అభివృద్ధి చేసేందుకు మంత్రిత్వ శాఖ వ్యూహాన్ని రూపొందించింది.

వేగవంతమైన సరుకు నింపే వ్యవస్థలతో కూడిన కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు (సిహెచ్‌పిలు), ఎస్ఐఎల్‌ఒలకు బొగ్గును దంచడం, దానిని పరిమాణానికి అనుగుణంగా చేయడం, వేగవంతమైన కంప్యూటర్ మద్దతుతో సరుకు నింపడం వంటి ప్రయోజనాలు ఉంటాయి.

నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్ఇఇఆర్ఐ), నాగ్‌పూర్ ద్వారా 2020-21లో అధ్యయనాన్ని చేపట్టారు.

ఇలా చేయడం ద్వారా ప్రతి ఏడాదీ కర్బన ఉద్గారాలను మితం చేయడం, ట్రక్కుల కదలికల సాంద్రత తగ్గింపు, ఏడాదికి రూ. 2100 కోట్ల విలువైన డీజిల్ ఆదా చేయడం జరుగుతుందని ఎన్ఇఇఆర్ఐ నివేదిక నిర్ధారించింది.

చేనేత చీరల పండుగ "విరాసత్"రెండవ దశ రేపే ప్రారంభం!

న్యూఢిల్లీ, జనవరి 3:"విరాసత్" పేరిట భారతదేశానికి చెందిన 75 రకాల విభిన్నమైన చేనేత చీరల పండుగ రెండవ దశను 2023 జనవరి 3 నుంచి జనవరి 17 వరకు నిర్వహించనున్నారు. న్యూఢిల్లీలోని జనపథ్ రోడ్డులో ఉన్న హ్యాండ్లూమ్ హాట్‌లో ఇది జరుగుతుంది. కేంద్ర జవుళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ చీరల పండుగను ప్రతి రోజూ ఉదయం 11 గంటలనుంచి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తారు.

ఈ రెండవ దశలో, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 90 మంది పాల్గొంటున్నారు. టై అండ్ డై చీరలు, చికాన్ ఎంబ్రాయిడరీ, హ్యాండ్ బ్లాక్ చీరలు, కలంకారీ ప్రింటెడ్ చీరలు, అజ్రఖ్, కాంత- ఫుల్కారీ వంటి ప్రసిద్ధ చేనేత రకాల ప్రదర్శనతో ఈ పండగ సందర్భకులను విశేషంగా ఆకట్టుకోనున్నది.

ఇవి జాందానీ, ఇకత్, పోచంపల్లి, బనారస్ బ్రోకేడ్, టస్సార్ సిల్క్ (చంపా), బలూచారి, భాగల్‌పురీ సిక్, తంగైల్, చందేరీ, లలిత్‌పురి, పటోలా, పైథానీ మొదలైన ప్రత్యేక చేనేత చీరలను కూడా ఈ ప్రదర్శనలో ఉంచుతారు.

అలాగే తాంచోయ్ వంటి చేనేత చీరలు కూడా అందుబాటులో ఉంటాయి. జంగ్లా, కోటా డోరియా, కట్‌వర్క్, మహేశ్వరీ, భుజోడీ, శాంతిపురీ, బొమ్‌కై, గరద్ కొరియాల్, ఖందూవా, ఆరణి పట్టు చీరలు, అనేక ఇతర రకాలు కూడా ఈ ప్రదర్శనలో ఉంటాయి.

"విరాసత్" పేరిట మొదటి దశ చేనేత చీరల పండుగ 2022 డిసెంబరు 16న ప్రారంభమై 2022 డిసెంబరు 30వ తేదీన ముగిసింది. కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ డిసెంబరు 16న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర సహాయమంత్రి దర్శనా జర్దోష్, ఇతర మహిళా పార్లమెంటేరియన్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిసెంబరు16 నుంచి 30 వరకు జరిగిన -విరాసత్- తొలిదశలో 70 మంది భాగస్వాములు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురించి వార్తాపత్రికలు, పోస్టర్లు, ఆహ్వాన పత్రికలు, సోషల్ మీడియా ద్వారా, సాంస్కృతిక కార్యక్రమాలు, డిజైనర్ల వర్క్‌షాప్ మొదలైన పద్ధతులు, పత్రికల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం భారీస్థాయిలో విజయాన్ని సాధిం చింది. వివిధ వయస్సుల వారు విశేష సంఖ్యలో హాజరయ్యారు. చేనేత రంగంపైన, చేనేత ఉత్పాదనలపైన దృష్టిని కేంద్రీకరించేలా ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడింది. మన చేనేత కార్మికులకు మద్దతు ఇచ్చే లక్ష్యంతో వైశారీవైట్ ప్రైడ్ అనే ఉమ్మడి హ్యాష్‌ట్యాగ్‌తో ఈ కార్యక్రమంపై సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం కూడా ప్రారంభించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా "ఆజాదీ కా అమృత్ మహోత్సవ్" పేరిట 75 మంది చేనేత కార్మికుల చేత, చేనేత చీరల ప్రదర్శన-విక్రయం ఉంటుంది. సందర్శకులకోసం ఈ దిగువన సూచించిన అనేక కార్యకలాపాలను చేర్చారు.

శాస్త్రోక్తంగా వైకుంఠ ద్వాదశి చక్రస్నానం

తిరుపతి, జనవరి 2 వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో స్వామి వారి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పుష్కరిణిలో చక్రత్తాళ్వార్లకు అర్చకులు స్నానం చేయించారు. శ్రీ సుదర్శన చక్రత్తాళ్వారణు శ్రీవారి ఆలయం నుంచి శ్రీ భూవరహస్వామి వారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చి శ్రీవారి పుష్కరిణిలో స్నపన తిరుమంజన, చక్రస్నాన మహోత్సవం నిర్వహించారు.

రికార్డు స్థాయిలో.. యాదాద్రి హుండీకి ఆదాయం

తిరుపతి, జనవరి 2గత 20రోజుల్లో రూ.2కోట్ల..12లక్షల 16 వేల 700రూపాయలు యాదాద్రి హుండీకి ఆదాయం వచ్చింది. బంగారం 167 గ్రాములు రాగా, వెండి 2 కిలోల 600 గ్రాములు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అమెరికా డాలర్లు 1194, యూఏఈ దిర్హామ్స్ 140, ఆస్ట్రేలియా డాలర్స్ 150, ఇంగ్లండ్ పౌండ్స్ 30, కెనడా డాలర్స్ 45, ఒమాన్ బైసా 10,500, న్యూజిలాండ్ డాలర్స్ 45, సింగపూర్ 74 డాలర్స్, మలేషియా రింగిట్స్ 69, సౌదీ రియల్స్ 27 వచ్చాయి. దాంతో యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం సమకూరింది.

రెండు రాష్ట్రాల ప్రజలు బీఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయం

-కమలం నేత విజయశాంతి

హైదరాబాద్ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఏపీలో జనసేన బీజేపీ ని నష్టపరిచే ప్రయత్నం బీఆర్ఎస్ రూపంలో కేసీఆర్ చేస్తున్నట్లు ఆ రాష్ట్రంలో బీఆర్ఎస్ చేరికల పరిణామాలు సంకేతాలు ఇస్తున్నాయని కమలం నేత విజయశాంతి అన్నారు. సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ... తెలంగాణ ప్రజలను మోసగించినట్లే ఏపీ లోనూ ప్రజలను నమ్మించగలుగుతానని కేసీఆర్ పిచ్చి ప్రయోగాలు చేస్తున్నారని విమర్శించారు. ఏది ఏమైనా ఏపీలో రాజ్యాధికార అర్హత కలిగిన అత్యంత బలమైన ఒక సామాజిక వర్గాన్ని బీజేపీకి దూరం చేయటానికి బీఆర్ఎస్ పేరుతో కేసీఆర్ చేస్తున్న దుష్ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ ప్రయత్నాన్ని ఏపీతో పాటు తెలంగాణలో రాజకీయంగా వెనక్కు నెట్టి వేయబడ్డ అన్ని వర్గాల సముదాయాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. ధనిక తెలంగాణను అప్పుల పాలు చేసి, ఆత్మహత్యల రాష్ట్రంగా మార్చిన కేసీఆర్ తీరు ఏపీ ప్రజలకు తెలియంది కాదని అన్నారు. రెండు రాష్ట్రాల ప్రజలు బీఆర్ఎస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని విజయశాంతి స్పష్టం చేశారు.

డిసెంబర్ లో రికార్డు ఉత్పత్తిని నమో

శ్రీ ఏడుపాయల ఆలయానికి మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

మెదక్ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);శ్రీ ఏడుపాయల దుర్గ భవాని మాత దేవాలయమును దర్శించడానికి భక్తులకు మంచి జరగాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ఆలయ నిర్మాణ అభివృద్ధికి మరియు దేవాలయమునకు సంబంధించిన రాకపోకల రహదారులను మెరుగైన సౌకర్యాలతో బాగుపరిచి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ విజ్ఞప్తి చేశారు.నేడు మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలంలో శ్రీ ఏడుపాయల దుర్గ భవాని మాత దేవాలయమును దర్శించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చరిత్ర ఆత్మగల దేవాలయం శ్రీ ఏడుపాయల దుర్గా భవాని మాత దేవాలయం అని కొనియాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా నాయకులు బజరంగ్ సేన జిల్లా అధ్యక్షులు జగత్ కృష్ణ బీసీ నాయకులు శంకర్ గౌడ్ ముదిరాజ్ కుల సంఘ నాయకులు చింత మహేష్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

దేశంలో కరోనా రెండో బూస్టర్ డోస్ అవసరం లేదు : ప్రభుత్వ వర్గాలు

న్యూఢిల్లీ, జనవరి 3: ప్రపంచ వ్యాప్తంగా మరోసారి కరోనా కలవరం మొదలైంది. ముఖ్యంగా చైనాతోపాటు ప్రపంచంలోని పలు దేశాల్లో మహమ్మారి మరోసారి విజృంభిస్తోంది. దీంతో భారత్‌లోనూ కరోనా నాలుగో వేవ్ భయం ప్రజలను వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కేసులు పెరిగితే తీసుకోవాల్సిన చర్యలపై ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహిస్తూ.. దేశంలో కొవిడ్ వ్యాప్తిని పరిశీలిస్తోంది. కొవిడ్ టెస్టులు, క్వారంటైన్ సదుపాయాలు, వ్యాక్సిన్ మొదలుకొని ఆసుపత్రుల్లో చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు చేస్తోంది.

ఇదే సందర్భంలో దేశంలో రెండో బూస్టర్ డోస్‌పై చర్చ నడుస్తోంది. దీనిపై తాజాగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. కరోనా ముప్పు ఉన్నప్పటికీ ప్రస్తుతానికి రెండో బూస్టర్ డోస్ అవసరం లేదని అభిప్రాయపడ్డాయి. కరోనా నిరోధానికి బూస్టర్ డ్రైవ్‌ను పూర్తి చేయడం ప్రభుత్వ మొదటి లక్ష్యం అని పేర్కొన్నాయి. 'ప్రస్తుతం దేశంలో రెండో బూస్టర్ డోస్ అవసరం లేదు. ముందుగా బూస్టర్ డ్రైవ్‌ను పూర్తి చేయాలి' అని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కాగా, ఇప్పటి వరకు మన దేశంలో 220.11(2,20,11,23,642) కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఇప్పటికే వెల్లడించారు.

మెట్రో ప్రయాణికులకు గుడ్ న్యూస్? మెట్రో సర్వీసుల సమయం పెంపు..

హైదరాబాద్, జనవరి 3నగర వాసులకు హెచ్ఎంఆర్ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రస్తుతం రాత్రి 11 గంటల వరకు మెట్రో సర్వీస్సే వలు అందిస్తుండగా.. తాజాగా ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో రైల్ సమయం పెంచుతూ హెచ్ఎంఆర్ నిర్ణయం తీసుకుంది. నాంపల్లి నుమాయిష్ ఎగ్జిబిషన్ సందర్భంగా మెట్రో సమయం పెంపుకు నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి 12 గంటల వరకు మెట్రో రైళ్ల సమయం పొడిగించారు. మియాపూర్ ఎల్బీనగర్, నాగోల్ రాయదుర్గం రూట్లలో అర్ధరాత్రి వరకు మెట్రో సర్వీసులు నడవనున్నాయి. రద్దీ దృష్ట్యా గాంధీభవన్ మెట్రోస్టేషన్‌లో 6 టికెట్ కౌంటర్లను పెంచారు.

అద్భుతమైన పనితీరు కనబరిచిన ఎన్టీపీసీ

న్యూఢిల్లీ, జనవరి 3:భారతదేశంలోని అతిపెద్ద విద్యుత్ ఉత్పత్తి సంస్థ అయిన ఎన్టీపీసీ ఏప్రిల్-డిసెంబర్, 2022లో 295.4 బీయుల ఉత్పత్తిని నమోదు చేసింది, గత సంవత్సరం ఇదే కాలంతో ఉత్పత్తితో పోలిస్తే 11.6% వృద్ధిని నమోదు చేసింది.

భారతదేశంలోని అతిపెద్ద విద్యుత్తు ఉత్పత్తి సంస్థ అయిన నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్ (ఎన్టీపీసీ) ఏప్రిల్-డిసెంబర్, 2022లో 295.4 బీయూల విద్యుత్ ఉత్పత్తిని నమోదు చేసింది, గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఉత్పత్తిలో 11.6 శాతం వృద్ధి నమోదయింది.

స్వతంత్ర ప్రాతిపదికన మునుపటి సంవత్సరంతో పోలిస్తే సంస్థ 16.1 శాతం వృద్ధిని కనబరుస్తూ

254.6 బీయూల ఉత్పత్తిని నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 9 నెలల కాలానికి బొగ్గు కర్మాగారాలు 73.7% పీఎల్ఎఫ్ ను నమోదు చేశాయి, గత ఆర్థిక సంవత్సరంల అదే కాలానికి పీఎల్ఎఫ్ 68.5 శాతంగా నమోదయింది. ఎన్టీపీసీ సంస్థ తారాస్థాయి పనితీరు ఎన్టీపీసీ ఇంజనీర్లు, ఆపరేషన్ ఉ నిర్వహణ పద్ధతులు మరియు సంస్థ వ్యవస్థల మేటి నైపుణ్యానికి నిదర్శనం. దీనికి తోడు ఎన్టీపీసీ 14.6 ఎంఎటీల ఉత్పత్తిని సాధించడం ద్వారా క్యాప్టివ్ బొగ్గు ఉత్పత్తిలో అసాధారణ వృద్ధిని చిత్రీకరించింది, అదే కాలానికి మునుపటి సంవత్సరంతో పోలిస్తే 51% వృద్ధిని నమోదు చేసింది. ఎన్టీపీసీ గ్రూప్ స్థాపిత సామర్థ్యం 70824 మెగా వాట్లు. ఇటీవల, కంపెనీ 3 గిగా వాటంల పునరుత్పాదక సామర్థ్యాన్ని అధిగమించింది.

జీవో కేవలం విపక్షాలకే కాదు... వైసీపీ కీ వర్తిస్తుంది

-ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: సభలు, రోడ్డు షోలపై ప్రభుత్వం ఆంక్షలు విధించడంపై ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా తప్పుపట్టాయి. ప్రతిపక్షాల గొంతునొక్కేందుకే ప్రభుత్వం జీవో తెచ్చిందని విపక్షాలు ధ్వజమెత్తాయి. ప్రతిపక్షాల ఆరోపణలపై ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే... "రోడ్డు షోలపై ఆంక్షల జీవో ఎందుకు వచ్చిందో ప్రపంచంలో అందరికీ తెలుసు. చంద్రబాబు కందుకూరు సభలో తొక్కిసలాట మరణాల వల్లే ఈ జీవో వచ్చింది. ప్రభుత్వ నిర్ణయాలను తప్పు పడితే ఎలా? ఈ జీవో కేవలం విపక్షాలకే కాదు... వైసీపీ కీ వర్తిస్తుంది. ప్రత్యేకంగా వైసీపీకి అనుమతి ఇచ్చే అవకాశం ఉందా? అని విలేఖర్లు ప్రశ్నించారు. వైసీపీకి అలా అనుమతిస్తే మిగిలిన పార్టీలు కూడా అడగచ్చు. జీవోలపై కోర్టుకు వెళ్లే హక్కు అందరికీ ఉంటుంది. లోకేష్ పాదయాత్ర , పవన్ బస్సు యాత్ర కోసం జీవో తెచ్చారనేది వాళ్ల ఊహ. లోకేష్ చంద్రబాబు పవన్ జనంలో ఉండాలనేదే మా అభిప్రాయం. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేసీఆర్ మద్దతు ఇస్తే మంచిదే. మేం కూడా అదే కోరుకుంటున్నాం. కొత్త పార్టీలు వస్తే మంచిది. బీఆర్ఎస్ లోకి వెళ్లడానికి 23 మంది టీడీపీ ఎమ్మెల్యేలు రెడీగా ఉన్నారా ?." అని సజ్జల ప్రశ్నించారు.

దిల్లీ కంటోన్మెంట్‌లో 710 మంది బాలికలు సహా 2,155 మంది క్యాడెట్‌లతో ఎన్‌సీసీ గణతంత్ర దినోత్సవ శిబిరం 2023 ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 3:దిల్లీ కంటోన్మెంట్‌లోని కరియప్ప పరేడ్ గ్రౌండ్‌లో, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) గణతంత్ర దినోత్సవ (ఆర్‌డీ) క్యాంప్ 2023 జనవరి 02, 2023న ప్రారంభమైంది. మొత్తం 28 రాష్ట్రాలు, ఎనిమిది కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 710 మంది బాలికలు సహా మొత్తం 2,155 మంది క్యాడెట్‌లు దాదాపు ఈ నెల మొత్తం జరిగే శిబిరంలో పాల్గొంటున్నారు. వీరిలో, జేడకే నుంచి 114 మంది, ఈశాన్య ప్రాంతం నుంచి మరో 120 మంది క్యాడెట్‌లు కూడా ఉన్నారు. జనవరి 28న, ప్రధానమంత్రి పాల్గొనే ర్యాలీతో ఈ కార్యక్రమం ముగుస్తుంది.

క్యాంప్‌లో భాగంగా సాంస్కృతిక పోటీలు, జాతీయ సమైక్యత అవగాహన కార్యక్రమాలు, సంస్థాగత శిక్షణతో సహా అనేక కార్యక్రమాల్లో క్యాడెట్లు పాల్గొంటారు. భారత ఉప రాష్ట్రపతి, రక్ష మంత్రి, రక్షణ శాఖ మంత్రి, దిల్లీ ముఖ్యమంత్రి, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, సర్వీస్ చీఫ్‌లు సహా అనేక మంది ప్రముఖులు కూడా ఈ కార్యక్రమాల్లో భాగం కానున్నారు.

క్యాంప్ ప్రారంభోత్సవం సందర్భంగా క్యాడెట్లను ఉద్దేశించి ఎన్‌సీసీ డీజీ లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్‌పాల్ సింగ్ మాట్లాడారు. అందరూ హృదయపూర్వకంగా పాల్గొని, ప్రతి అంశం నుంచి గరిష్ట ప్రయోజనాలను పొందాలని సూచించారు. యువతలో మారుతున్న ఆకాంక్షలు, సమాజం అంచనాలకు అనుగుణంగా శిక్షణ విధానాలను మెరుగు పరిచినట్లు చెప్పారు. వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, బృందంగా పని చేసే నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించి, వారిని భవిష్యత్ దిశగా సన్నద్ధం చేస్తున్నట్లు తెలిపారు. దిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవానికి ముందస్తు సన్నాహాలుగా, భారత దేశ గొప్ప సంస్కృతి ద సంప్రదాయాలను చాటి చెప్పడం ఆర్‌డీ క్యాంప్ లక్ష్యం. దీంతోపాటు, క్యాడెట్‌ల వ్యక్తిత్వాన్ని మెరుగుపరచడం, వారిలో నైతిక విలువలను బలోపేతం చేయడం కూడా ఈ కార్యక్రమం ఉద్దేశం.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ 2022 వరకు సరుకు లోడింగ్‌లో రూ. 120478 కోట్లను ఆర్జించిన రైల్వేలు

న్యూఢిల్లీ, జనవరి 3: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2022-23 మొదటి తొమ్మిది నెలల్లో భారతీయ రైల్వేల సరుకు లోడింగ్ రవాణా మిషన్ వౌడ్ (లక్ష్యిత రీతి)లో గత సంవత్సరం లోడింగ్‌లో అదే కాలం ఆర్జించిన ఆదాయాలను అధిగమించింది.

ఏప్రిల్-డిసెంబర్ 22 వరకు సంచిత ప్రాతిపదికన, గత ఏడాది సాధించిన 1029.96 మిలియన్ టన్నుల సరుకు రవాణాతతో పోలిస్తే ఈ ఏడాది అదే కాలంలో 1109.38 మెట్రిక్ టన్నుల సరుకును రవాణా చేయడం జరిగింది. ఇది గత సంవత్సరం రవాణా/ నింపిన సరుకు కంటే 8% మెరుగుదల. రైల్వేలు గత ఏడాది ఆర్జించిన రూ. 104040 కోట్లతో పోలిస్తే ఈ ఏడాది రూ. 120478 కోట్లను ఆర్జించి, 16% మెరుగుదలను సాధించింది.

ప్రారంభ స్థానం సరుకు లోడింగ్ విషయంలో డిసెంబర్ 21లో నింపిన 126.8 మెట్రిక్ టన్నుల సరుకుతో పోలిస్తే డిసెంబర్ 22లో 130.66 మెట్రిక్ టన్నుల సరుకును నింపి రవాణా చేసి, గత ఏడాదికన్నా 3% మెరుగుదలను సాధించింది. డిసెంబర్ 21లో సాధించిన రూ. 12914 కోట్ల సరుకు ఆర్జనతో పోలిస్తే ఈ ఏడాది రూ.14573 కోట్లను ఆర్జించి, గత ఏడాదితో పోలిస్తే 13% మెరుగుదలను సాధించింది.

హంగ్రీ ఫర్ కార్గో (సరుకు కోసం ఆకలి) అనే మంత్రాన్ని అనుసరించి, వ్యాపారాన్ని సులభతరం చేసేందుకు, పోటీ ధరలకు సేవల బట్వాడాను మెరుగుపరిచేందుకు భారతీయ రైల్వేలు నిరంతరం చేసిన ప్రయత్నాల ఫలితంగా సంప్రదాయ, సంప్రదాయేతర సరుకు ప్రవాహాల నుంచి నూతన ట్రాఫిక్ రైల్వేలకు రావడం ప్రారంభమైంది.

వినియోగదారులు కేంద్ర విధానం, వ్యాపార అభివృద్ధి యూనిట్ల పని, చురుకైన విధాన నిర్ణయాల మద్దతు ఈ వ్యైలురాయిని సాధించేందుకు రైల్వేలకు తోడ్పడింది.

నాగ్ పూర్ లో 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌ను ప్రారంభించనున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ, జనవరి 3:108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ను రేపు నాగ్ పూర్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. మహిళలతో సహా సమాజంలోని అన్ని వర్గాల సమ్మిళిత ప్రమేయంతో స్థిరమైన అభివృద్ధిపై ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ దృష్టి పెడుతుంది.

కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ అండ్ ఎర్త్ సైన్సెస్ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్ మీడియాతో మాట్లాడుతూ, ఈ సంవత్సరం సైన్స్ కాంగ్రెస్ కు "మహిళా సాధికారతతో స్థిరమైన అభివృద్ధి కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ" అనే ప్రధాన ఇతివృత్తాన్ని చాలా ఆలోచనాత్మకంగా ఖరారు చేసినట్లు చెప్పారు. ఈ సదస్సు సమగ్ర అభివృద్ధి, సమాక్షించిన ఆర్థిక వ్యవస్థలు, సుస్థిర లక్ష్యాలపై చర్చిస్తుందని, అదే సమయంలో సైన్స్ అండ్ టెక్నాలజీలో మహిళల ఎదుగుదలకు అవకాశం ఉన్న అడ్డంకులను కూడా పరిష్కరిస్తుందని ఆయన తెలిపారు.

పిల్లలు సైన్స్ పట్ల తమ అభిరుచిని, ప్రతిభను ఉపయోగించుకోవడానికి శాస్త్రీయ ప్రయోగం ద్వారా వారి సృజనాత్మకతను గ్రహించడానికి అవకాశం కల్పించేందుకు ఈ సంవత్సరం ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ కు "చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్" ను జోడించడం ఒక ప్రత్యేకత అని జితేందర్ సింగ్ చెప్పారు.

ఈ సంవత్సరం సైన్స్ కాంగ్రెస్ కు "ట్రైబల్ సైన్స్ కాంగ్రెస్" పేరుతో ఒక కొత్త కార్యక్రమాన్ని చేర్చినట్లు కూడా డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఇది గిరిజన మహిళల సాధికారతను ప్రదర్శించడానికి ప్రయత్నిస్తుంది. దేశీయ యాస జ్ఞాన వ్యవస్థ ,అభ్యాసాన్ని ప్రదర్శించడానికి ఒక వేదికను కూడా అందిస్తుంది.

నోబెల్ గ్రహీతలు, ప్రముఖ భారతీయ, విదేశీ పరిశోధకులు, అంతరిక్షం, రక్షణ, ఐటి, వైద్య పరిశోధనతో సహా వివిధ రంగాలకు చెందిన నిపుణులు, సాంకేతిక నిపుణులు ఈ ప్లీనరీ సమావేశాల్లో పాల్గొంటారని మంత్రి తెలిపారు. టెక్నికల్ సెషన్ లలో అగ్రికల్చర్ అండ్ ఫారెస్ట్రీ సైన్సెస్, యానిమల్, వెటర్నరీ అండ్ ఫిషరీ సైన్సెస్, ఆంత్రోపోలాజికల్ అండ్ బిహేవియరల్ సైన్సెస్, కెమికల్ సైన్సెస్, ఎర్త్ సిస్టమ్ సైన్సెస్, ఇంజనీరింగ్ సైన్సెస్, ఎన్విరాన్మెంటల్ సైన్సెస్, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మెటీరియల్ సైన్సెస్, మ్యాథమెటికల్ సైన్సెస్, మెడికల్ సైన్సెస్, న్యూ బయాలజీ, ఫిజికల్ సైన్సెస్, ప్లాంట్ సైన్సెస్ లో అద్భుతమైన, అనువర్తిత పరిశోధనలను ప్రదర్శించనున్నట్టు మంత్రి తెలిపారు.

"ఫ్రైడ్ ఆఫ్ ఇండియా" పేరుతో మెగా ఎక్స్ పో మరో ఆకర్షణ అని డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ప్రభుత్వ, కార్పొరేట్, పి ఎస్ యులు, విద్యా , పరిశోధన -అభివృద్ధి సంస్థలు, ఆవిష్కర్తలు , దేశవ్యాప్తంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల సామర్థ్యాలను, విజయాలను ఈ మెగా ఎక్స్ పో ప్రదర్శిస్తుంది. సైన్స్ లో ముఖ్య పరిణామాలు, ప్రధాన విజయాలు సమాజానికి భారతీయ సైన్స్ అండ్ టెక్నాలజీ సేవలను ఈ ప్రదర్శన ఆవిష్కరిస్తుంది.

14 విభాగాలతో పాటు మహిళా సైన్స్ కాంగ్రెస్, రైతు సైన్స్ కాంగ్రెస్, చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్, ట్రైబల్ మీట్, సైన్స్ అండ్ సొసైటీపై ఒక విభాగం, సైన్స్ కమ్యూనికేటర్స్ కాంగ్రెస్ ఉంటాయి.

మహారాష్ట్ర గవర్నర్, మహారాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీల ఛాన్సలర్ భగత్ సింగ్ కోశ్యారి, కేంద్ర మంత్రి,ఆర్ టి ఎం ఎన్ యు శతాబ్ది ఉత్సవాల సలహా కమిటీ చైర్మన్ నితిన్ గడ్కరీ, కేంద్ర శాస్త్ర, సాంకేతిక, భూ శాస్త్రాల శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) డాక్టర్ జితేంద్ర సింగ్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్.తదితరులు సైన్స్ కాంగ్రెస్ ప్రారంభోత్సవానికి హాజరుకానున్నారు.రాష్ట్రసంత్ తుక్డోజి మహారాజ్ నాగ పూర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ సుభాష్ ఆర్ చౌదరి, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఐ ఎస్ సి ఎ), కోల్ కతా జనరల్ ప్రెసిడెంట్ డాక్టర్ (శ్రీమతి) విజయ్ లక్ష్మి సక్సేనా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

విజ్ఞాన్ జ్యోత్ - జ్ఞాన జ్వాల - ఒలింపిక్ జ్వాల తరహాలో రూపొందించబడింది. ఇది సమాజంలో, ముఖ్యంగా యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి అంకితమైన ఉద్యమం. 108వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ముగిసే వరకు యూనివర్శిటీ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన ఈ జ్వాల వెలుగుతూనే ఉంటుంది.

పార్లమెంటులో మహిళా బిల్లు పెట్టాలి

-బి.సి మహిళ సంఘాల సమావేశం డిమాండ్

హైదరాబాద్ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పార్లమెంట్ లో మహిళా బిల్లు పెట్టి మహిళలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే మహిళ బిల్లులో బి.సి. మహిళలకు సబ్ కోటా కల్పించినప్పుడే బి.సి. మహిళల కు రాజ్యాధికారం దక్కుతుంది అని ఆర్.కృష్ణయ్య అన్నారు. నేడు రాష్ట్ర బిసి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బిసి మహిళా సంఘ కన్వీనర్ బిల్లా దీపిక అధ్యక్షతన జరిగిన . సావిత్రి భాయి ఫూలే జయంతి, ఉత్సవాల సందర్భంగా జరిగిన బి.సి మహిళల సమావేశానికి ముఖ్య అతిది గా జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య విచ్చేసి ప్రసంగించారు. సందర్భంగా ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు జనాభా ప్రకారం సబ్-కోటా ఇవ్వాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ం.లత, కన్వీనర్ బిల్లా దీపిక,సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నిర్మలా ముదిరాజ్, నల్ల మంజు లత, కాకుమాను జ్యోతి,తారా,బిసి ఐక్యవేదిక గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు వాణి రెడ్డి గడ్డమీద అనురాధ గౌడ్, తీరా, స్వరూపా, , ప్రేమలత, శ్రీ దేవి, సునంద, తదితర మహిళా నాయకులతో పాటు బిసి సంఘ నాయకులు పాల్గొనడం

కలెక్టరేట్ లో కేక్ కట్ చేసిన.. మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్, జనవరి 3 నూతన సంవత్సరంలో 2023 లో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని మంత్రి ఛాంబర్ లో మంత్రి మలారెడ్డి నూతన సంవత్సరం కేక్ ను కట్ చేశారు. అనంతరం జిల్లా అధికారులు, సిబ్బంది మంత్రి మల్లారెడ్డికి, జిల్లా కలెక్టర్ లను శాలువాలు కప్పి సత్కరించారు.

పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచాల్సిన బాధ్యత అధికారులందరిపైనా ఉందన్నారు. ఈ విషయంలో తన సహాయ, సహకారాలు పూర్తి స్థాయిలో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరీశ్ తో పాటు అదనపు కలెక్టర్లు నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, ఆర్డీవో రవి, తహశీల్దార్లు, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మెక్సికో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా మహిళ.. రికార్డ్ సృష్టించిన లుసియా పినా

న్యూఢిల్లీ, జనవరి 3:జస్టిస్ నార్మ లుసియా పినా మెక్సికో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. కాగా ఈ బాధ్యతలు చేపట్టిన తొలిమహిళగా ఆమె నిలిచారు.

ఈ పదవిలో ఆమె నాలుగేళ్లు కొనసాగనున్నారు. మెక్సికో ప్రధాన ధర్మాసనంలో మొత్తం 11మంది సభ్యులు ఉన్నారు. ఈ పదవి కోసం ఆమెతో పాటు మరో న్యాయమూర్తి పోటీపడ్డారు. దాంతో ఓటింగ్ నిర్వహించారు. జస్టిస్ నార్మ 6-5 మెజారిటీతో జస్టిస్ యాస్మిన్ ఎస్క్వివెల్‌పై విజయం సాధించారు. జస్టిస్ యాస్మిన్ పేరును దేశాధ్యక్షుడు అండ్రెస్ మాన్యువల్ లొపెజ్ ఒబ్రడార్ ప్రతిపాదించారు.

అయితే.. జస్టిస్ యాస్మిన్‌పై డిగ్రీ సర్టిఫికెట్ కోసం నకిలీ పేపర్ సమర్పించింది అనే ఆరోపణలు వచ్చాయి. దాంతో ఓటింగ్ ఆమెకు ఆనుకూలంగా రాలేదు.

దేశ సుప్రీంకోర్టు చరిత్రలో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఎంపికైన జస్టిస్ నార్మను ప్రతిపక్షాలు అభినందించాయి. దేశ సర్వోన్నత న్యాయస్థానం స్వతంత్రను కాపాడతానని ప్రమాణస్వీకారం సందర్భంగా జస్టిస్ నార్మ అన్నారు. అంతేకాదు ఏ విషయంలోనైనా మెజారిటీ సాధించడమే తన ఉద్దేశమని ఆమె తెలిపారు.

సీఎం హోదాలో బెంజ్ సర్కిల్‌లో జగన్ కార్యక్రమాలు చేయలేదా?

-జనసేన నేత నాదెండ్ల మనోహర్ ధ్వజం

అమరావతి జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బ్రిటిష్ కాలం నాటి చట్టం ద్వారా ఆంక్షలు విధిస్తారా?, సీఎం హోదాలో బెంజ్ సర్కిల్‌లో జగన్ కార్యక్రమాలు చేయలేదా? అని జనసేన నేత నాదెండ్ల మనోహర్ ప్రశ్నించారు. విశాఖలో పవన్ నిర్బంధానికి కొనసాగింపే చీకటి జీవో అన్నారు. ప్రతిపక్షాలను నియంత్రించేందుకే సభలు, ర్యాలీలు నిషేధిస్తూ హడావుడి జీవో రాష్ట్రంలో ఆర్టికల్ 19 నిషేధించాలని ప్రభుత్వం నిర్ణయించుకుందా? అని ఆయన ప్రశ్నించారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలనూ ఆంక్షల పేరుతో అడ్డుకుంటున్నారని, శాంతిభద్రతల పేరుతో హక్కులు కాలరాయడం రాజ్యాంగ ఉల్లంఘనే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

తునికాకు కట్టకు రూ.3.50 చెల్లించాలి.. లేఖ విడుదల చేసిన మావోయిస్టులు

అమరావతి: జనవరి 3ఈ ఏడాది సీజన్‌లో గ్రామీణులకు ఉపాధి కల్పించే.. తునికి ఆకు సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఒక్క కట్టకు రూ.3.50 చెల్లిం చాలని మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం?అల్లూరి సీతారామరాజు డివిజన్? కమిటీ ఆధ్వర్యంలో మీడియాకు అందిన లేఖలో పలు డిమాండ్లు చేశారు. తునికి ఆకు సేకరణలో ఏటా గిరిజనులకు అన్యా యం జరుగుతోందని, ఒకవైపు ప్రభుత్వా లు, మరోవైపు కాంట్రాక్టర్లు ఆదివాసీలను మోసం చేస్తున్నట్టు పేర్కొన్నారు.

ఆకు సేకరణ అన్ని ప్రాంతాల్లో జరగకుండా కొన్ని ప్రాం తాల్లో టెండర్లు పిలిచి మిగతా ప్రాంతాలను పక్కకుపెడుతున్నట్టు తెలిపారు. దీని మూలంగా వేసవిలో ఆకు సేకరణపై గ్రామీణ పేదలకు వచ్చే కొద్దిపాటి ఆదాయానికి ప్రభుత్వాలు గండికొడుతున్నా యని వెల్లడించారు. దీంతో గిరిజనులు పూర్తిగా నష్టపోతున్నా రని, ప్రజలతో సంబంధం లేకుండా పెరుగుతున్న నిత్యావసర ధరలను పరిగణలోకి తీసుకోకుండా ఆకు రేటు నిర్ణయించడంతోకూలీల కష్టానికి తగ్గఫలితం రాకుండా పోతోందని మాయిస్టు పార్టీ ఆక్షేపించింది.

కొన్ని ప్రాంతాల్లో కాంట్రాక్టర్లు కొమ్మ కొట్టే పనులకు మధ్యవర్తుల ద్వా రా కూలీలను సేకరించి, వారి కష్టానికి తగ్గ కూలీ చెల్లించడం లేదని మావోయిస్టుల లేఖలో పేర్కొన్నారు. కనీస వేతన చట్టం అమలు చేయడం అటుంచి సాధారణంగా రైతులు పంటచేల పనులకు ఇస్తున్నట్లు కూడా తునికాకు కొమ్మ కొట్టే కూలీలకు కాంట్రాక్టర్లు కూలీ చెల్లించకపోవడం బాధాకరమని, కొన్ని ప్రాంతాల్లో నేటికీ కాంట్రాక్టర్లు కూలీలకు చెల్లించాల్సిన పాత బకాయిలు అట్లాగే ఉన్నాయని, ఇప్పటికైనా వాటిని క్లియర్? చేయాలని డిమాండ్? చేశారు. ఈ విషయంలో ప్రభుత్వ పెద్దలు తగిన చొరవ చూపి గ్రామీణ పేదలకు సరైన ఉపాధి కల్పించాలని సూచించారు.

టిపిటిఎఫ్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబాబాద్, జనవరి 3(నేటినిజం ప్రతినిధి): 2023 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్ ను పెద్ద వంగర ఎంఆర్సి కేంద్రం నందు నోడల్ హెచ్ఎం బిక్షపతి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యా రంగ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు.

టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సోమరపు ఐలయ్య మాట్లాడుతూ విద్యా రంగ,ఉపాధ్యాయ సంక్షేమమే ధ్యేయంగా టిపిటిఎఫ్ సంఘం పని చేస్తున్నదన్నారు.సమస్యలు ఉద్యమాలతో పరిష్కారం అవుతాయని కానీ పైరవిలతో కాదని అన్నారు.డిమాండ్ల సాధనకు ఉపాధ్యాయులు ఉద్యమస్ఫూర్తిని కొనసాగించాలని కోరారు. ఈ సంవత్సరం లో విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలని ఆకాంక్షించారు.పెండింగ్ లో ఉన్న డి ఎ లు, పిఆర్సి ఏరియర్స్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు చిక్కాల సతీష్,ప్రధాన కార్యదర్శి దరావత్ దేవేందర్ నాయక్ నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, రాజలింగం, యకన్న,మురళి,శిరీష,లావణ్య పాల్గొన్నారు.

సావిత్రిబాయి జీవితం అందరికీ ఆదర్శం .

మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన బహుజన వారియర్స్.

మహబూబాబాద్, జనవరి 3(నేటినిజం ప్రతినిధి): మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శమని బహుజన వారియర్స్ నాయకులు రాంపాక కిరణ్,యసారపు ప్రవీణ్, ఎర్ర రవి, పానుగోత్ బాలాజీ నాయక్ లు పేర్కొన్నారు. మంగళవారం సావిత్రి బాయి 192వ జయంతి వేడుకలు పెద్దవంగర మండలంలోని జడ్పి ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి నాయకులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మండలంలోని ప్రతి మహిళా ఉపాధ్యాయులను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే అతి చిన్న వయసులోనే మహాత్మ జ్యోతిరావు పూలేను వివాహమాడారన్నారు. ఈమె అప్పుడున్న పరిస్థితులు మార్చాలని, అందరు చదువుకోవాలని ఈమె చదువు ఆరంభించారని తెలిపారు. కులమతాలకతీతంగా సమాజాన్ని ప్రేమిస్తూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీకి విముక్తి వస్తుందని భావించిన ఆమె 1948 జనవరి 1న మొట్టమొదటిగా స్కూల్‌ను ప్రారంభించారని తెలిపారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, మహిళల కోసం పోరాటాలు చేశారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండి ప్రజల్లో చైతన్యం కలిగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చెర్మన్ అంజయ్య, నోడల్ ఆఫీసర్ బిక్షపతి, విజయ్ కుమార్, వెంకన్న, ఉపాధ్యాయులు ఐలయ్య, ఎర్ర వెంకన్న, సతీష్, స్రవంతి, మంజుల, కళ్యాణి, సునిత రాణి, సువర్ణ, దివ్య, రిటైర్డ్ డిఈఓ చిలుక మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

గేట్ అడ్మిట్ కార్డు విడుదల తేదీ పొడగింపు

హైదరాబాద్, జనవరి 3 గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్ 2023) అడ్మిట్ కార్డ్ విడుదల తేదీని పొడగించారు. అడ్మిట్ కార్డులను ఈనెల 9న జారీ చేయనున్నారు. అంతకుముందు అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్ చేసుకునేందుకు గడువును జనవరి 3 గా ప్రకటించారు. అడ్మిట్ కార్డ్‌ను డౌన్‌లోడ్ చేయడంలో జాప్యం జరుగుతున్నట్లుగా అధికారులు గుర్తించి, ఈ మేరకు విడుదల తేదీని పొడగించారు.

జనితిఎనీబిబ.తిని

గేట్ 2023 కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, పరీక్ష కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) మోడ్‌లో ఉంటుంది. పరీక్ష వ్యవధి 3 గంటలు. మొత్తం 29 సబ్జెక్టులు/పేపర్‌లు ఉంటాయి. ప్రశ్నపత్రంలో జనరల్ ఆప్టిట్యూడ్, అభ్యర్థులు ఎంచుకున్న సబ్జెక్టుల నుంచి 65 ప్రశ్నలు అడుగుతారు. ఈ ప్రశ్నలు మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు, మల్టిపుల్ సెలక్టెడ్ ప్రశ్నలు, న్యూమరికల్ ఆన్సర్ టైప్ ఉంటాయి. జనరల్ ఆప్టిట్యూడ్‌కు గరిష్ట మార్కులు 15, సబ్జెక్టుకు 85 మార్కులు. ఈ ఏడాది గేట్ పరీక్షను ఐఐటీ కాన్పూర్ నిర్వహిస్తున్నది. గత ఏడాది మాక్ టెస్ట్‌ల లింక్‌ల కోసం అధికారిక వెబ్‌సైట్ ఐజీబీవ.తితిబిన.జీఇ.తిని లో సంప్రదించాలి.

వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్ల దాడి..

న్యూఢిల్లీ, జనవరి 3:సెమీ హైస్పీడ్ రైలు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌పై రాళ్ల దాడి జరిగింది. పశ్చిమ బెంగాల్‌లోని హౌరా వెళ్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుపై కొందరు దుండగులు రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో రైలు కిటికీ అద్దాలు దెబ్బతిన్నాయి. అయితే ఈ దాడిలో ప్రయాణికులకు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని రైల్వే శాఖ అధికారులు తెలిపారు. మాల్దాలోని కుమార్‌గంజ్ స్టేషన్‌లో ఈ ఘటన జరిగిందని.. ఘటనపై విచారణ ఆదేశించినట్లు అధికారులు వెల్లడించారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ డిసెంబరు 30న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సమక్షంలో ఈ రైలును ప్రారంభించారు. ఇది దేశంలోని ఏడో వందేభారత్ రైలు. హౌరా-న్యూ జల్పాయిగురి స్టేషన్ల మధ్య ఇది నడుస్తోంది. రైలును ప్రారంభించి నాలుగు రోజులు కూడా కాకముందే ఈ రైలుపై దాడి జరగడం గమనార్హం.

గంజాయిపై ఉక్కుపాదం మోపాలి : మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

నిజామాబాద్, జనవరి 3 పచ్చని జీవితాలను విచ్ఛిన్నం చేస్తూ ఆరోగ్యకర సమాజాన్ని పాడు చేస్తున్న గంజాయి మహమ్మారిని అంతమొందించాలని నిజామాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం నిజామాబాద్ సీపీ నాగరాజు, కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పలువురు పోలీసు అధికారులు మంత్రిని వేల్పూర్ క్యాంపు కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల కొద్ది రోజులుగా తరచూ మంత్రి దృష్టికి వస్తున్న గంజాయి మహమ్మారి వినియోగంపై పోలీసు అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రాణాంతకంగా మారుతున్న గంజాయి అసలు ఎక్కడి నుండి సప్లయ్ అవుతుంది.? ఎక్కడికి సప్లయ్ అవుతుంది.? దాన్ని సరఫరా చేసే ముఠా ఎవరు? మహమ్మారి భారిన పడిన వాళ్ళు ఎవరు? అంతమొందించేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై మంత్రి కూలంకషంగా సమీక్ష నిర్వహించారు. యువత భవిషత్తు నాశనం చేస్తూ.. సమాజానికి ప్రమాదకరంగా మారిన గంజాయికి అడ్డుకట్ట వేయాలని, ఉక్కుపాదంతో అనిచివేయలాని పోలీసు అధికారులకు సూచించారు. గంజాయి సాగు, దాన్ని సరఫరా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పిడి యాక్టు కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు పడేలా చూడాలని అన్నారు. నిందితులు ఎంతటి వారైనా ఉపెక్షించేది లేదని, పచ్చని జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్న మహమ్మారి భరతం పట్టాలని మంత్రి పోలీసు అధికారులకు స్పష్టం చేశారు. అదే సమయంలో నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ తో మంత్రి ఫోన్లో మాట్లాడి జిల్లా పోలీసు యంత్రాంగం తో సమన్వయం చేసుకొని గంజాయి నిర్మూలనకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు.అట్లాగే బాల్కొండ నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలకు గంజాయి సప్లై అవుతుందని తన దృష్టికి వచ్చిందని..ఎక్కడి నుండి వస్తుందని మంత్రి పోలీసు అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరెడుకొండ మండలం లింగట్ల, బోర్గాం గ్రామాల నుంచి సరఫరా అవుతుందని, నిఘా పెంచామని మంత్రికి పోలీసు అధికారులు వివరించారు. వెంటనే అదిలాబాద్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ తో మంత్రి ఫోన్లో మాట్లాడారు.. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి సాగు కాకుండా, సరఫరా కాకుండా చూడాలని.. సరఫరా చేస్తున్న వ్యక్తులను గుర్తించి బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని అదేశించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలో మత్తు పదార్థాల నిర్మూలన కోసం కఠిన చర్యలు చేపట్టారని ఈ సంధర్భంగా గుర్తు చేశారు. అదే విధంగా గంజాయి సాగు చేసే వారికి రైతు బంధు కట్ చేస్తామని,పైగా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరికలు తెలియజేయాలని అన్నారు. ప్రజల్లో? ముఖ్యంగా యువతలో గంజాయి వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రతి గ్రామంలో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచన చేశారు. గంజాయి నిర్మూలణ కార్యక్రమాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేసి వారిని చైతన్య వంతులను చేయాలని చెప్పారు. ఎక్కడికక్కడ ప్రజలే కథానాయకులు అయితే అనుకున్న లక్ష్యం దిశగా పయనిస్తామని మంత్రి పోలీసు అధికారులతో అన్నారు. ఈ సమావే శంలో నిజామాబాద్ సిపి,ఎస్పీ కామా రెడ్డి, ఏసీపీ ఆర్మూర్ ప్రభాకర్, బాల్కొండ సి.ఐ లు, ఎస్ ఐ లు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే జీవితం మనందరికీ ఆదర్శం

అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎస్ సరోజనమ్మ

మహబూబ్ నగర్ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); సావిత్రిబాయి పూలే జీవితంను ఆదర్శంగా తీసుకొని మున్ముకెల్లాలని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎస్ సరోజనమ్మపిలుపు నిచ్చారు. భారతదేశ మొదటి టీచర్ అయిన సావిత్రిబాయి పూలే యొక్క 192వ జయంతి సందర్భంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ మహబూబ్ నగర్ నందు ఘనంగా జరుపుకున్నారు ఇటి కార్యక్రమం కు మీ నర్సింలు ఎం ప్రవీణ్ కుమార్ కావాలి కృష్ణయ్య విద్యావతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

ఈ సందర్భంగా సరోజనమ్మ మాట్లాడుతూ నిస్సహాయత స్థితిలో ఉన్న నిరుపేదలకు వృద్ధులకు, పిల్లలకు, వితంతువులకు, పిల్లలు పట్టించుకోని తల్లిదండ్రులుకు, అండగా ఉంటూ పనిచేస్తుంది అని డా.ఎన్. సరోజనమ్మ తెలిపారు. పూలే మన దేశ మొదటి టీచర్ అని గుర్తు చేసినారు అదేవిధంగా వారి దంపతులు పిల్లలు వద్దని నిర్ణయించుకున్నారు సమాజ సేవకు అడ్డంకి అవుతారని మహోన్నతంగా ఆలోచించారు. మరియు సావిత్రిబాయి పూలే తన జీవితకాలం నందు ఎంతోమంది ప్లేగు వ్యాధిగ్రస్తులకు చికిత్స చేసి తాను కూడా అదే వ్యాధికి గురై చనిపోయిందని గుర్తు చేశారు సమాజంలో స్త్రీలకు వృద్ధులకు పిల్లలకు విధవరాలకు సమానమైన హక్కులు ఉండాలని సావిత్రిబాయి పూలే తన జీవితం అంకితం చేసిందని గుర్తు చేశారు.

దయాలసిస్ కేంద్రాల ఏర్పాటులో తెలంగాణ దేశానికే ఆదర్శం : మంత్రి హరీశ్‌రావు



యాదాద్రి , జనవరి 3తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దయాలసిస్ కేంద్రాల ఏర్పాటు, వాటి పనితీరు దేశంలో మరెక్కడా లేవని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు.యాదాద్రి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ డయాలసిస్ సెంటర్ల కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఒక దేవుడు ఇచ్చిన వరం లాంటివని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఇస్తున్న చికిత్స చూసి తమిళనాడు లో సీఎం స్టాలిన్ కూడా డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు బస్ పాస్ లు, ఆసరా పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. తెలంగాణ ఏర్పడక ముందున్న మూడు డయాలసిస్ కేంద్రాలను 102 కు పెంచామని స్పష్టం చేశారు.

ఒక్కో డయాలసిస్ సెంటర్ నిర్వహణకు వందకోట్ల వరకు ఖర్చు చేస్తున్నామని వివరించారు. చౌటుప్పల్‌లో క్యాన్సర్ పేషంట్ల కోసం పాలియేటివ్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.రాబోవు రోజుల్లో మునుగోడు నియోజకవర్గంలో 100 పడకల ఆస్పత్రిని ప్రారంభించబోతున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజ్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ఒకే సంవత్సరంలో తెలంగాణలో 8 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయగా వచ్చే సంవత్సరం మరో ఎనిమిది కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. నల్గొండ ,సూర్యాపేటలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేసిన చరిత్ర సీఎం కేసీఆర్ దేనని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బీబీనగర్ లోఎయిమ్స్ ఆస్పత్రి ఇస్తామంటే ఐదు కోట్ల విలువైన భూమి ఇచ్చామని, అక్కడ ఎంబీబీఎస్ చదువుకున్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీ లింగయ్య యాదవ్, ఆసుపత్రుల మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ రాజు, కలెక్టర్ పమేలా సత్పతి తదితరులు పాల్గొన్నారు.

ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ శివలీల ను కలిసిన తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్

హైదరాబాద్ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ శివలీల ను తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్. నవీన్ కుమార్ నేతృత్వం లో ప్రతినిదుల బృందం నేడు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ శివలీల ఐపిఎం డైరెక్టర్ గా వచ్చిన తరువాత ఐపిఎం ఉద్యోగుల తో కలిసిమెలిసి ఉండటం వల్ల ఉద్యోగుల మధ్య సుహృద్భావం నెలకొందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ శివలీల కు ఐపిఎం ఉద్యోగుల తరపున ధన్యవాదాలు తెలిపారు. శివలీల ను కలిసిన వారిలో షేక్ మహబూబ్, ఎమ్ ఎ రహీమ్, మధు బాబు తో పాటు అన్ని విబాగాల సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధితోనే బీఆర్ఎస్‌లో చేరికలు : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నల్లగొండ, జనవరి 3 తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ నియోజకవర్గం కేతపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఎనిమిదేండ్లుగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చురుకుగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని వెల్లడించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మారం మీనా రెడ్డి, దుదిపాల సాగర్ రెడ్డి, వంగూరి యేసు, అరుణ్ కుమార్, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ పట్టణానికి చెందిన లబ్ధిదారులకు నూతన పెన్షన్ కార్డులను పంపిణీ చేశారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తుందన్నారు. నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రాజకీయాల కతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

ఖరారైన కేంద్ర మంత్రి అమిత్ షా ఏపీ పర్యటన

-8న ఉదయం 11:15 గంటలకు కర్నూలులో బహిరంగ సభకు హాజరు

అమరావతి జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కేంద్ర మంత్రి అమిత్ షా ఏపీ పర్యటన ఖరారైంది. ఈనెల 8న కర్నూలు, అనంతపురం జిల్లాలో అమిత్ షా పర్యటించనున్నారు. రెండు జిల్లాల్లో ఐదు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. 8న ఉదయం 11:15 గంటలకు కర్నూలులో బహిరంగ సభకు హాజరవుతారు. మధ్యాహ్నం 1:30 గంటకు పార్టీ కార్యకర్తలతో కేంద్రమంత్రి సమావేశం అవుతారు. అలాగే సాయంత్రం 3 గంటలకు పుట్టపర్తిలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. సాయంత్రం 4.30గంటలకు శ్రీ సత్యసాయిబాబా ఆశ్రమాన్ని సందర్శించనున్నారు. ఆపై సాయంత్రం 5 గంటలకు పుట్టపర్తిలో పార్టీ కార్యకర్తలతో కేంద్రమంత్రి అమిత్ షా సమావేశం కానున్నారు.

బీజేపీలో మహిళలకు భద్రత లేదు : కాషాయ పార్టీకి నటి గాయత్రి రఘురాం రాజీనామా

చెన్నై, జనవరి 3 బీజేపీ తమిళనాడు చీఫ్ అన్నామలై సారధ్యంలో పార్టీలో మహిళలకు భద్రత లేదని ఆరోపిస్తూ బీజేపీ నేత, నటి గాయత్రి రఘురాం కాషాయ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మంగళవారం రాజీనామా చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని పార్టీ రాష్ట్ర శాఖ చీఫ్ అన్నామలై నవంబర్ 23న గాయత్రిని ఆరునెలల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ ఓవర్సీస్ తమిళ్ డెవలప్‌మెంట్ యూనిట్ చీఫ్‌గా గాయత్రి వ్యవహరించారు.

మహిళలకు సమాన అవకాశాలు, హక్కులు, గౌరవం కల్పించనందున భారమైన హృదయంతో పార్టీకి రాజీనామా చేస్తున్నానని ఆమె పేర్కొన్నారు. అన్నామలై నాయకత్వంలో మహిళలకు భద్రత లేదని, పార్టీలో ఉండటం కంటే బయటనుంచి ట్రోలింగ్‌కు గురికావడం మెరుగనిపిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌లను ట్యాగ్ చేస్తూ గాయత్రి ట్వీట్ చేశారు.

గాయత్రిని సస్పెండ్ చేసేందుకు కొద్దిరోజుల ముందు సీఎం ఎంకే స్టాలిన్ కుటుంబ సభ్యుల్లో ఒకరిని ఆమె కలిశారని బీజేపీ క్రీడలు, నైపుణ్యాభివృద్ధి విభాగం ప్రెసిడెంట్ అమర్ ప్రసాద్ రెడ్డి ఆరోపించారు. బీజేపీలో ద్రోహులకు స్థానం లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. అయితే తాను ఫ్రెండ్ బర్త్‌డే పార్టీలో పాల్గొన్నానని, అక్కడికి ఎవరెవరిని ఆహ్వానించారో తనకు తెలియదని ఆమె వివరణ ఇచ్చారు.

ఏప్రిల్ - డిసెంబర్ 2022 నాటికి 16.39% పెరుగుదలతో 607.97 మిలియన్ టన్నులను చేరుకున్న బొగ్గు ఉత్పత్తి

న్యూఢిల్లీ, జనవరి 3:భారత బొగ్గు ఉత్పత్తి ఆర్థిక సంవత్సరం 22లో సాధించిన 522.34 మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో పోలిస్తే ఏప్రిల్ -డిసెంబర్ 22లో 607.97 మిలియన్ టన్నులను ఉత్పత్తి చేసి గణనీయంగా 16.39% పెరుగుదలను చూపింది. ఆర్థిక సంవత్సరం 22లో ఉత్పత్తి చేసిన 413.63 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో పోలిస్తే డిసెంబర్ 22 నాటికి 479.05 మిలియన్ టన్నులను ఉత్పత్తి చేసి 15.82% పెరుగుదలను చూపినట్టు సిఐఎల్ పేర్కొంది.

క్యాప్టివ్ కోల్ బ్లాకులు (యాజమాన్యాల కోసమే బొగ్గును ఉత్పత్తి చేసే బ్లాకులు) మైనింగ్ సామర్థ్యాలను మరింతగా ఉపయోగించుకుని అదనపు బొగ్గును మార్కెట్‌లోకి విడుదల చేసేందుకు బొగ్గు మంత్రిత్వ శాఖ మార్గం సుగమం చేయడంతో కాప్టివ్, ఇతర కంపెనీల బొగ్గు ఉత్పత్తి ఆర్థిక సంవత్సరం 22లో ఉత్పత్తి చేసిన 62.19 మిలియన్ టన్నులతో పోలిస్తే ఏప్రిల్ - డిసెంబర్ 22లో 81.70 మిలియన్ టన్నులను ఉత్పత్తి చేసి 31.38% పెరుగుదలను చూపింది. ప్లాంట్లు పూర్తి అవసరాలను తీర్చుకున్న తర్వాత మొత్తం అదనపు ఉత్పత్తిలో 50% బొగ్గు/ లిగ్నైట్‌ను విక్రయించేందుకు కాప్టివ్ గనులను లీజుకు తీసుకున్నవారికి అనుమతి ఇచ్చేందుకు మంత్రిత్వ శాఖ ఎంఎండిఆర్ (సవరణ) చట్టం, 2021 కింద ఖనిజాల రాయితీ (సవరణ) నిబంధనలను కూడా సవరించింది.

పిఎం గతి శక్తి కింద గల ప్రధాన గనులలో ఉత్పత్తిని త్వరితగతిన తరలించేందుకు రైలు అనుసంధాన మౌలిక సదుపాయాలను పెంచేందుకు మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటోంది. ఫలితంగా, ఆర్థిక సంవత్సరంలో అదే కాలంలో తరలించిన 594.22 మిలియన్ టన్నులతో పోలిస్తే ఏప్రిల్ -డిసెంబర్ 22లో 637.51 మిలియన్ టన్నుల వరకు మొత్తం బొగ్గును బట్వాడా చేసింది. దేశంలో వివిధ రంగాలకు తగినంత బొగ్గు బట్వాడాను స్థిరంగా పంపుతున్నందుకు సంకేతంగా 7.28% పెరుగుదలను చూపింది.

బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాలను పెంచాలన్న లక్ష్యంతో, బొగ్గు మంత్రిత్వ శాఖ 141 నూతన బొగ్గు బ్లాకులను వాణిజ్య వేలానికి సిద్ధం చేయడమే కాకుండా, దేశంలో వివిధ బొగ్గు కంపెనీలతో క్రమం తప్పకుండా చర్చిస్తూ, వారి ఉత్పత్తిని సమీక్షిస్తోంది. దేశీయ ఉత్పత్తిని, బట్వాడాను పెంచేందుకు అన్ని రకాలుగా చేసిన కృషి చాలా మంచి ఫలితాలను ఇచ్చింది.

ప్రజా సమస్యలపై గొంతెత్తిన పాపానికి.. ఆనం రామనారాయణరెడ్డికి అవమానం

వెంకటగిరి జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: వెంకటగిరి వైసీపీ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డికి అవమానం జరిగింది. ప్రజా సమస్యలపై గొంతెత్తిన పాపానికి అన్యాయంగా ఆయనను పార్టీ నుంచి తప్పిస్తూ వైసీపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. నెల్లూరు జిల్లా వెంకటగిరి వైసీపీ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డిపై అధిష్ఠానం వేటేసింది. పార్టీకి నష్టం కలిగించేలా ఆనం వ్యాఖ్యలు వ్యవహార శైలి ఉందని ఆగ్రహం వ్యక్తం చేసిన జగన్ వైసీపీ నుంచి ఆనంను బహిష్కరించారు. జగన్ ప్రభుత్వ తీరుపై అధికార పక్ష ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విరుచుకుపడిన సంగతి తెలిసిందే. 'నాలుగేళ్లలో ప్రజలకు ఏం చేశాం..? ఏం చేశామని ఓట్లడగాలి..? గ్రామాల్లో ఒక్క రోడ్డు వేయలేదు. కనీసం ఓ గుంతకు కూడా తట్టెడు మన్నుపోసి పూడ్చలేకపోయాం' అని ఆనం ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళా విద్యా హక్కుల ఉద్యమ కెరటం సావిత్రి భాయి పూలే ..!

– తెలంగాణా రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ .

సంగారెడ్డి జనవరి 3(నేటి నిజం ప్రతినిధి) సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం వద్ద ఉన్న సావిత్రి భాయి పూలే విగ్రహానికి రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు.

సావిత్రి భాయి పూలే దేశానికే ఆదర్శం.. అక్షర సరస్వతి సావిత్రిబాయి పూలే , ఆనాడు మహిళలకు చదువులు వద్దు చదివించ వద్దు అని చాలా దుర్మార్గంగా ఉన్న ఆరోజుల్లో

సావిత్రి భాయి పూలే ఎన్నో అవమానాలు ఇబ్బందులు భరించి మహిళకు రాత్రి సమయంలో చదువు చెప్పిన మహా మహిళ ఆమె అని కొనియాడారు.

ప్రపంచ స్థాయిలో సావిత్రి భాయి పూలే చదువుల తల్లిగా నారీ మణులకు ఆరాధ్యరాలుగా కొనసాగిందని అయన ఆన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మనోహర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు అర్ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి, నర్సింలు కౌన్సిలర్లు జీవి శ్రీనివాస్ ,విష్ణు , మం.అధ్యక్షులు చక్రపాణి,మల్లేశం , జలేందర్, సర్పంచ్ మోహన్ సింగ్ నాయక్ , అశోక్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

ఈ ఏడాదిలో మరిన్ని నూతన ప్రాజెక్టులు.!

హైదరాబాద్, జనవరి 3 సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వం, మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ఈ ఏడాది కూడా మరిన్ని నూతన ప్రాజెక్టులకు శ్రీకారం చుడతామని జలమండలి ఎండీ దానకిశోర్ పేర్కొన్నారు. జలమండలి ఎండీగా తాను బాధ్యతలు చేపట్టి ఏడేండ్లు అవుతున్నదని, దీనిని ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం బోర్డుపై నమ్మకం ఉంచి తనకు అనేక బాధ్యతలు అప్పగించిందని, వాటిని జలమండలి సమర్థంగా నిర్వహించిందన్నారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.

జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ (జేఈఏ) ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఎండీ దానకిశోర్ ముఖ్య అతిథిగా హాజరై జేఈఏ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆనంతరం కేక్ కట్ చేశారు. జలమండలి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, వినియోగదారులకు ఎండీ దానకిశోర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది సుంకిశాల ప్రాజెక్టు, 31 కొత్త ఎస్టీపీల నిర్మాణం, ఓఆర్ఆర్ ఫేజ్-2.. తదితర ముఖ్యమైన ప్రాజెక్టులు చేపట్టామన్నారు. ప్రస్తుతం వాటి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. తొందరలోనే వీటిని పూర్తి చేస్తామన్నారు.

కాంట్రాక్టర్లను ఒకే తాటిపై తీసుకువచ్చి పనులు వేగంగా జరిగేలా చూశామని ఎండీ దానకిశోర్ వివరించారు. జలమండలి అధికారులు, ఇంజినీర్ల సమష్టి కృషితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈడీ డాక్టర్ ఎం. సత్యనారాయణ, డైరెక్టర్లు శ్రీధర్ బాబు, వీఎల్ ప్రవీణ్‌కుమార్, అజ్మీరా కృష్ణ, రవికుమార్, జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి హరిశంకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మైనంపల్లితోనే భరత్‌నగర్ అభివృద్ధి

హైదరాబాద్, జనవరి 3 మౌలాలి డివిజన్ పరిధి, భరత్‌నగర్ బస్తీ అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతోనే సాధ్యమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాగ్యానందరావు, భరత్‌నగర్ బస్తీ అసోసియేషన్ అధ్యక్షులు మంద భాస్కర్, చందు పేర్కొన్నారు. కొన్నేండ్ల నుంచి భరత్‌నగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ సక్రమంగా లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఎమ్మె ల్యే.. భరత్‌నగర్ అభివృద్ధి కోసం దాదాపుగా 1.8కోట్ల నిధులను మంజూరు చేయించారు.

ఇందులో భాగంగా సోమవారం భరత్‌నగర్ ప్రధాన మార్గంలో భూగర్భడ్రైనేజీ ఏర్పాటు కోసం ఆర్‌సీసీ పైపులైన్ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా భరత్‌నగర్ బస్తీ వాసులు, అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మైనంపల్లికి ప్రత్యేక కృతజ&జతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యేండ్ల నుంచి భరత్‌నగర్ అభివృద్ధికి నోచుకోలేదని ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే నిధులను మంజూరు చేయించి పనులు చేపట్టారని తెలిపారు. భరత్‌నగర్ బస్తీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీఇచ్చిన ప్రకారమే అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని బస్తీవాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దుండిగళ్ల చంద్రకాంత్, రాందాస్, రాజు, నాగరాజు, జానీ సాగర్, కృష్ణ, జాన్‌బీ, రాణి, గోపి, ప్రభాకర్‌యాదవ్, లక్ష్మణ్‌స్వామి, పద్మ, భారతమ్మ, స్వప్న పాల్గొన్నారు.

యుగాంతంపై సైంటిస్టుల హెచ్చరిక..!

న్యూ ఢిల్లీ జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కంటికి కనిపించని సూక్ష్మజీవి(వైరస్) మనిషి మనుగడను శాసిస్తోంది. చైనాలోని వ్యూహాన్ నగరంలో పుట్టిన కరోనా వైరస్ యావత్ ప్రపంచాన్ని రెండేళ్లపాటు గడగడలాడించింది. అయితే గతంలోనూ కొన్ని రకాల సూక్ష్మజీవులు పెద్ద సంఖ్యలో జీవరాశులను కబళించిన ఘటనలు ఉన్నాయి. ఇలాంటి నేపథ్యంలోనే అనేక పుకార్లు షికార్లు చేస్తున్నారు.చైనాలో మళ్లీ వెలుగు చూస్తున్న కరోనా కేసులు ప్రపంచాన్ని మరోసారి భయాందోళనకు గురిచేస్తోంది. జీరో కోవిడ్ విధానానికి చైనా స్వస్తి పలకడంతో ఆ దేశంలో రోజుకు కోట్లల్లో పాజిటీవ్ కేసులు నమోదవుతున్నాయి. కరోనా రోగులకు కనీసం బెడ్లు దొరకని పరిస్థితి నెలకొంది. ఈ భయాందోళన మధ్యే సైంటిస్టులు సైతం యుగాంతంపై హెచ్చరికలు జారీ చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది.భూమిపై ఉన్న జీవరాశి ప్రతి కొన్ని సంవత్సరాలకు ఒకసారి దాదాపు 90 శాతం అంతరించిపోతుంది. తిరిగి మళ్లీ కొత్తగా జీవరాశి పుట్టుకొట్టుంది. దీనినే సామూహిక నాశనమంటారని సైంటిస్టులు పేర్కొంటున్నారు. ఈ ప్రక్రియ ఇప్పటికే ఐదు సార్లు జరిగిందని ఇప్పుడు మనం ఇప్పుడు జరగబోయేది ఆరోదని చెబుతున్నారు.ప్రస్తుతం మనం ఆరో యుగాంతం మధ్యలో ఉన్నామని సైంటిస్టులు చెబుతుండటం గమనార్హం. ఈసారి రాబోతున్న యుగాంతానికి మనిషి స్వయంకృతాపరధమే కారణమని చెబుతున్నారు. భూమిపై మనుషుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయి ఇతర జీవులకు నీడ కూడా లేకుండా పోతుందని వివరించారు.ఆరున్నర కోట్ల ఏళ్ళ కిందట నాడు బత్రికి ఉన్న రాక్షస బల్లులు.. డైనోసార్లు సహా పలు జీవులన్నీ పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోయాయి. కొన్ని జంతు జాతులు పూర్తిగా అంతరించిపోయిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు కూడా మళ్లీ ఆ స్థాయి ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని సైంటిస్టులు చెబుతున్నారు.గత 50 ఏళ్లలో భూమిపై ఉన్న జీవుల్లో 69 శాతం కనుమరుగయ్యాయని వరల్డ్ వైల్డ్ఫ్ ఫండ్ పేర్కొంది. జనాభా పెరుగుతున్న కొద్దీ అడవులు.. చెరువులు.. గుట్టలు.. నదులు అన్నీ మాయమవుతున్నాయి. జీవులకు నిలువ నీడ లేకుండా పోతుందని అందుకే తరచూ వన్యమృగాలు ఇళ్లల్లోకి వస్తున్నాయి. ఈ ప్రాణులన్నీ బతుకాలంటే ఈ భూమి సరిపోదు.

20 ఏళ్ల కిందట వరకు కూడా ఇంటి చుట్టూరా పక్షుల కిలకిలలు.. కోయిల కుహు.. కుహూలు వినిపించేవి. ఇప్పుడు మచ్చుకు కూడా అలాంటి ఘటనలు కన్పించడం లేదు. అడవులు.. పక్షులు.. జంతువులన్నీ కనుమరుగు అవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలనూ ఇదే పరిస్థితి నెలకొంది.అమెజాన్ నది లోయలోని దక్షిణ అమెరికాలోనూ ఇదే పరిస్థితి. 1970 నుంచి ఇప్పటి వరకు అక్కడ 94 శాతం జీవులు మాయమయ్యాయని సైంటిస్టులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సామూహిక ప్రాణి హననం జరగడమే యుగాంతమని.. ప్రస్తుతం జరుగుతుంది కూడా ఇదేనంటూ సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు.

అభివృద్ధితోనే బీఆర్ఎస్‌లో చేరికలు : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నల్లగొండ, జనవరి 3 తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ నియోజకవర్గం కేతపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.

వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఎనిమిదేండ్లుగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చురుకుగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని వెల్లడించారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారిలో మారం మీనా క్యాంపు కార్యాలయంలో నకిరేకల్ పట్టణానికి చెందిన లబ్ధిదారులకు నూతన పెన్షన్ కార్డులను పంపిణీ చేశారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, వృద్ధులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తుందన్నారు. నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రాజకీయాల కతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.

కేసీఆర్ పాలనలోనే వికలాంగుల జీవితాల్లో వెలుగులు : వాసుదేవ రెడ్డి

హైదరాబాద్, జనవరి 3మానవతా కోణంలో ఆలోచించి వికలాంగుల సంక్షేమం కోసం కోట్ల నిధులు ఖర్చు చేస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కే వాసుదేవ రెడ్డి స్పష్టం చేశారు. వికలాంగుల సంక్షేమ శాఖ బడ్జెట్ రూ. 20 కోట్ల నుంచి రూ. 83 కోట్లకు పెంచారని తెలిపారు. ఈ 4 న మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా లూయిస్ బ్రెయిలీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని పేర్కొన్నారు.

రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్‌గా మూడోసారి పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా నేడు హైదరాబాద్ మలక్‌పేట వికలాంగుల సంక్షేమ భవన్‌లోని తన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వికలాంగుల సహకార సంస్థ జేఎండీ శైలజ, జీఎం ప్రభంజన్ రావుతో పాలు పలువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేశారు.

అనంతరం వాసుదేవరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూ. 500 ఉన్న పెన్షన్‌ను రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి అధికారంలోకి వచ్చాక రూ. 1500, రెండోసారి ప్రభుత్వం వచ్చాక రూ. 3016లకు పెంచామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 5 లక్షల 51 వేల మంది వికలాంగులకు సంవత్సరానికి రూ. 2000 కోట్లను ఖర్చు చేస్తుందన్నారు. వికలాంగుల సహకార సంస్థ ద్వారా ఉమ్మడి పాలనలో 30 శాతం సబ్సిడీతో మాత్రమే సహాయ ఉపకరణాలు అందేవని ఇప్పుడు 100 శాతం సబ్సిడీతో ఉచితంగా అనేక సహాయ ఉపకరణాలను అందిస్తున్నామని తెలిపారు. 2014 నుండి నేటి వరకు రూ.36 కోట్ల విలువ గల సహాయ ఉపకరణాలను 40,845 లబ్ధిదారులకు అందజేశామని చెప్పారు.

ఉమ్మడి ఏపీలో బదిరులకు చెవి మిషన్లు, ఎంపీ3 ప్లేయర్స్ మాత్రమే పంపిణీ చేసేవారని, మారుతున్న కాలానికి అనుగుణంగా నేడు వారికి వీడియో కాల్స్ చేసుకునే విధంగా 4జీ స్మార్ట్ ఫోన్‌లను అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యలో 4 శాతం, ఉద్యోగాల్లో 5 శాతం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 5 శాతం రిజర్వేషన్లను వికలాంగులకు కేటాయిస్తున్నారని తెలిపారు. తనకు మూడో సారి పదవి రావడానికి సహకరించి వికలాంగులకు సేవ చేసే భాగ్యం కలిగించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు వాసుదేవరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై నిజం మాట్లాడండి

–జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్

విశాఖపట్టణం జనవరి 3 (ఎక్స్ ప్రెస్ న్యూస్);విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై కెసిఆర్ వ్యాఖ్యలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి కర్రి వేణుమాధవ్ స్వాగతించారు. బడుగు బలహీన వర్గాల భూములు ప్రాణాలు త్యాగం చేసి ప్రాణ సాధించుకున్న విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కుకేంద్రం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ విషయంపై బడుగు బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్ అణిచివేసే కుట్ర జరుగు తుందని ఆరోపించారు. మంగళ వారం విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్ దీక్షను ప్రారంబించారు. ఢిల్లీ పార్లమెంట్ జంతర్ మంతర్ వద్ద ఇప్పటికే మూడుసార్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారితో మరియు బీసీ సంఘాలతో కలిసి ధర్నా చేసిన బీసీ కర్రి వేణు మాధవ్భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చెప్పినట్టు నిజం ప్రచారం లేకపోతే అబద్ధమే నిజమే ప్రచారం అవుతుం దికడప స్టీల్ ప్లాంట్ రాష్ట్ర ముఖ్యమ ంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తు న్నమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ 5000 కోట్ల రూపాయలతో ప్రారం భమై 50వేల కోట్ల రూపాయలు ఆదాయాన్ని తీసుకొచ్చి లక్షలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా అండగా ఉన్నటువంటి స్టీల్ ప్లాంట్ విషయంలో రాజకీయ పార్టీల వైఖరి స్పష్టంగా ఉండాలి కేసీఆర్ చెప్పినట్టుగా స్పష్టంగా ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు అధికార ప్రతిపక్ష పార్టీలు కూడా తమ వైఖరిని ఈ పది రోజులు ప్రజాసంఘాలు కూడా మాట్లాడవలసిందిగా కర్రి వేణుమాధవ్ విజ్ఞప్తి చేసారు.

సావిత్రిబాయి ఫూలే స్ఫూర్తితో తెలంగాణలో మహిళా కార్యక్రమాలు : మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, జనవరి 3 సంఘ సంస్కర్త సావిత్రిబాయి ఫూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వం అనేక మహిళా కార్యక్రమాలను చేపడుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. సావిత్రిబాయి ఫూలే జయంతి సందర్భంగా ఆమెకు నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే మహిళల వికాసం జరుగుతుందని నమ్మి, తొలి ఉపాధ్యాయురాలుగా విద్యను బోధించారని గుర్తు చేశారు. మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించి, దళిత, బహుజన స్త్రీ జోద్ధరణ కోసం తన జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి అని అన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళల వికాసం, సాధికారత కోసం బాలికల విద్య, సంక్షేమం, భద్రత, అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం కేజీబీవీలను పక్కన పెట్టగా కేసీఆర్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ కేజీబీవీలను గతంలో కంటే గొప్పగా కొనసాగిస్తోందన్నారని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళలకు తొలిసారిగా డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు పెట్టిన ఘనత కూడా తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు.

ఇంటర్ తర్వాత మహిళలు విద్య మానేయకుండా కొనసాగించేందుకు 53 డిగ్రీ కాలేజీలు ప్రారంభించిందని వెల్లడించారు. మహిళల పేరుపై ఇండ్ల మంజూరు, పట్టాలు, రేషన్ కార్డులు, పింఛన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, న్యూట్రిషన్ కిట్స్, కేసీఆర్ కిట్స్ అందజేస్తుందని వివరించారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను ఆచరణలో అమలు చేస్తూ ఆమెకు నిజమైన నివాళులు తెలంగాణ ప్రభుత్వం అర్పిస్తుందని అన్నారు.

నేటి నుంచి శిల్పారామంలో జాతీయ హస్తకళల ప్రదర్శన

హైదరాబాద్, జనవరి 3సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రేపట్నుంచి మాదాపూర్ శిల్పారామంలో జాతీయ హస్తకళల ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శనను 4వ తేదీన సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించనున్నారు. జనవరి 18వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగనుంది.

జాతీయ హస్తకళల ప్రదర్శనలో చెక్కబొమ్మలు, హస్తకళలు, నీలం కుండలు, వెదురు, జనపనార ఉత్పత్తులతో పాటు అనేక రకాల క్రాఫ్ట్ వస్తువులను ప్రదర్శించనున్నారు. ఇక ప్రతి రోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10:30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కొనసాగనుంది.

యువజనులను ప్రోత్సహించి వారి శక్తియుక్తుల్ని దేశాభివృద్ధికి ఉపయోగపడేలా కార్యక్రమాలు

మెదక్, జనవరి 2 నేటినిజం ప్రతినిధి): యువజనులను ప్రోత్సహించి వారి శక్తియుక్తుల్ని దేశాభివృద్ధికి ఉపయోగపడే విధంగా తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్థానిక టి.యెన్.జి.ఓ భవన్ లో ఏర్పాటు చేసిన 2023-జిల్లా స్థాయి యువజనోత్సవాలకు జ్యోతిని వెలిగించి, స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యువజనోత్సవాలలో విద్యార్థినులు ఎంతో ఎనర్జిటిక్ గా , ఉత్సాహంగా పాల్గొనడం ముదాహమని అన్నారు. యువతలోని ప్రతిభను వెలికి తీయడానికి యువజనోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. యువత మంచి ప్రదర్శన కనపరిచి రాష్ట్ర స్థాయిలో మెదక్ జిల్లాకు పేరు తేవాలని కోరారు. అదేవిధంగా యువత చదువుతో పాటు , సాంస్కృతిక రంగం తదితర అన్ని రంగాలలో సానుకూల దృక్పధంతో ముందుకెళ్లి రాణించాలని ఆకాంక్షించారు. జీవితంలో రిస్క్ తీసుకుంటే ఏదైనా సాధిస్తామని చెప్పిన స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా క్రీడలలో పాల్గొనాలని, ,యోగాసనాల వేయాలని తద్వారా మానసిక ప్రశాంతతతో చలాకీగా, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో బాలికలు మాత్రమే ముందుకువస్తున్నారని, విద్యార్థులను కూడా ప్రోత్సహించి వారు స్టేజి పై నృత్యాలు చేసేలా చూడాలని నిర్వహకులు సూచించారు. జిల్లా యువజన క్రీడల అధికారి నాగరాజ్ మాట్లాడుతూ 15 నుండి 29 సంవత్సరాల లోపు వయస్సు గల జిల్లాకు చెందిన స్త్రీ, పురుషులకు 20 మంది బృందం చొప్పున జానపద నృత్యం, జానపద గీతం లలో పోటీలు ఏర్పాటు చేయగా (14) బృందాలు నృత్యం, (9) బృందాలు జానపద గీతం పోటీలలో పాల్గొని అసమాన ప్రతిభ కనబరిచారని అన్నారు. కాగా న్యాయ నిర్ణేతలు ఒక్కో అంశంలో ఒక్కో బృందాన్ని విజేతగా ఎంపిక చేశారని వారు ఈ నెల 9,10 తేదీలలో మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన బృందాలు తిరిగి కర్ణాటకలో ఈ నెల 12 నుండి 16 వరకు నిర్వహించే జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొంటారని అన్నారు. అనంతరం విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థినుల నృత్యాలు ఆట, పాటలు ఆహుతులను మంత్రముగ్ధులను చేసాయి. జాతీయ నేతల వేషధారణతో వారిని అభినయిస్తూ సాగిన రూపకాలు , బృంద గానాలు, డ్యాన్స్‌లతో ప్రాంగణం కరతాళధ్వనులతో, ఈలలతో మార్మోగింది. ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి విద్యార్థినులతో కలిసి నృత్యం చేసి జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చంద్ర పాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, జిల్లా పరిషద్ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, జిల్లా స్పోర్ట్స్ అధ్యక్షులు మహమ్మద్ జుబేర్ అహ్మద్, కో -ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

చలపతిరావుకు నందమూరి బాలకృష్ణ నివాళులు

హైదరాబాద్, జనవరి 3టాలీవుడ్ సీనియర్ నటులు చలపతిరావు (అప్డజీశ్రీజీజూజీబిప్రతి ఖీజీనీ) ఇటీవలే కన్నుమూసిన విషయం తెలిసిందే. చలపతిరావు (78) గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆయన ఆకస్మిక మృతి పట్ల యావత్ సినీ పరిశ్రమ తీవ్రగ్రాంతి వ్యక్తం చేసింది. చలపతిరావు మృతి పట్ల ఆయన కుటుంబసభ్యులకు సినీ, రాజకీయ ప్రముఖులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

కాగా ఇవాళ చలపతిరావు 11వరోజు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందమూరి బాలకృష్ణ (ఔజీనిటజీఎబీతీతి ఃజీశ్రీజీనీతీతిబష్ణనిజీ) హాజరయ్యారు. ఆయన చలపతిరావు చిత్రపటంపై పూలు చల్లి నివాళులర్పించారు. చలపతిరావు కుటుంబసభ్యులను ఓదార్చారు.

చలపతిరావు కెరీర్‌లో 600కిపైగా చిత్రాల్లో నటించారు. యమగోల, ఆదిత్య 369, ఆ నలుగురు, ఆది, చెన్నకేశవరెడ్డి సినిమాలతోపాటు మరెన్నో చిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషించి తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు చలపతిరావు .

ఘనంగా తాసిల్దార్ జన్మదిన వేడుకలు

ఖమ్మం, జనవరి 3 (నేటినిజం ప్రతినిధి): కొణిజర్ల మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ నందు స్థానిక తాసిల్దార్ డి. సైదులు కి స్వీట్ తినిపించి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన స్థానిక ఎంపీపీ గోసు మధు, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పరికపల్లి శ్రీను, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాయల పుల్లయ్య, ఏలూరి శ్రీనివాసరావు, గోపారం సర్పంచ్ అద్దంకి చిరంజీవి, రాజ్య తండ సర్పంచ్ మూడు సురేష్, కొనకంచి మోషే, రచ్చ రామ కోటయ్య, కనగంటి రావు, కటుకురి నరసింహ రావు, షేక్ జాన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

రాజన్న సిరిసిల్ల, జనవరి 3 (నేటినిజం ప్రతినిధి): జిల్లాసాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల తోపాటు రుక్మిణీ గోవిందా రావు ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, పాఠశాలలు, కేజీబీవీ, గురుకులం, మోడల్ స్కూల్ ప్రైవేటు స్కూల్ లకు చెందిన విద్యార్థులకు మంగళవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక శాస్త్ర సబ్జెక్టు పై 10వ తరగతి చదువుతున్న వారికి సాంఘిక శాస్త్రం సబ్జెక్ట్ పై ఆబ్జెక్టివ్ పద్ధతిలో మండల స్థాయిలో ప్రతిభ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షలో కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కు చెందిన ప్రణయ్ ఈశ్వర్ అత్యధిక మార్పులు సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. ప్రతిభ కనబరిచిన ఈశ్వర్ కు నిర్వాహకులు కోనాయిపల్లి, చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బూర సదానందం, శ్రీనివాస్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కిడ్స్ కాన్వెంట్ స్కూల్ కరస్పాండెంట్ సరాల దేవేందర్, ప్రిన్సిపల్ దక్షన్ వసి ఫియా, డైరెక్టర్ పసిపుల్లా, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

హైదరాబాద్‌లో జనవరి 5న జాబ్‌మేళా..

హైదరాబాద్, జనవరి 3 నిరుద్యోగులకు శుభవార్త. ఐటీతో పాటు ఇతర కంపెనీల్లో ఉద్యోగాల దక్కన్ బ్లాస్టర్స్ ఈ నెల 5వ తేదీన జాబ్‌మేళా నిర్వహించనున్నారు. మాసాబ్‌ట్యాంక్ పరిధిలోని ఖాజా మాన్సన్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

క్యూబెక్ ఓవర్సీస్, ఏఎస్ఎం ఇన్‌ఫ్రా ప్రాపర్టీస్, డెవలపర్స్ ఆధ్వర్యంలో ఈ మేళా నిర్వహిస్తున్నారు.

జాబ్ మేళాలో హాస్పిటాలిటీ, టెలికాం సెక్టార్, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, ఐటీ, ఐఈఎల్‌టీఎస్, సెక్యూరిటీ సంస్థలు, బ్యాంకులకు సంబంధించిన ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో జాబ్‌మేళాకు హాజరు కావొచ్చు. తదితర వివరాల కోసం 8374315052 ఫోన్ నంబర్‌లో సంప్రదించొచ్చు.

అల్ఫోర్స్ గురుకులలో సంక్రాంతి సంబరాలు

కరీంనగర్, జనవరి 3(నేటినిజం ప్రతినిధి): సంస్కృతి సాంప్రాదాయలకు నిలయం సంక్రాంతి. ఈ పండుగ రైతుల శ్రేయస్సు సూచిస్తుంది.

సకల ఆచారాలకు సాంప్రదాయాలకు దర్పణంలా ఉంటుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రేకుర్తిలోని అల్ఫోర్స్ గురుకుల విద్యాలయంలో ఏర్పాటుచేసిన "మన అల్ఫోర్స్ - మన సంక్రాంతి - మన ఆచారం'' కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ గౌరీశంకరుల విగ్రహానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ ద్వారా సాంప్రదాయాల పరిరక్షణ సందేశాన్ని అందజేయవచ్చని , పండుగల గొప్పతనాన్ని వ్యాపింపచేసిన వారమవుతామని తెలుపుతూ సంక్రాంతి పండుగ పల్లెల్లో చాలా ప్రేమ ఆప్యాయతలతో, ముఖ్యంగా వాయనాలు ఇచ్చుకుంటూ, ప్రకృతి పులకరించే జరుపుకుంటారని తెలిపారు . ప్రస్తుత పోటీ ప్రపంచంలో పండుగల యొక్క ప్రాచూర్యం మరింత పెంచవలసిన అవసరం ఉన్నదని తద్వారా పండుగల యొక్క వైభవాన్ని తెలిపిన వారమవుతామని చెప్పారు. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక వివిధ పండుగలను తెలుపబడే కార్యక్రమాలను విశేషంగా చేపడుతున్నామని వివరించారు. పాఠశాలల్లో విద్యార్థులకు పర్వదినాన్ని పురస్కరించుకొని విశేషంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని పేర్కొన్నారు.

అందులో భాగంగానే పాఠశాలలో వివిధ రంగుల దుస్తుల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి సంక్రాంతి తెచ్చింది సంబరం, ఊరంత కదిలిందే మనపండుగకు నృత్యాలు చాలా ఆకర్శించాయి. ప్రత్యకంగా విద్యార్థులు చేపట్టిన సంక్రాంతి సంతోషాన్ని తెచ్చింది అనే నాటాకాన్ని ఆలోచింపచేసింది.

ఈ కార్యక్రమంలో వంద మంది విద్యార్థులు వివిధ రంగురంగుల, సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగల వాతవరనాన్ని రెట్టింపుచేసారు. పల్లె వాతావర్ణం కన్నులకు కట్టేవిధంగా ఏర్పాటు చేసినటువంటి పొలం, పిండి వంటల తయారీ, నారు వేయడం, గంగిరెద్దుల ఆటలు మరియు బసవన్న చేష్టలు అబ్బురపరిచాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బడ్జెట్ కసరత్తు షురూ.. శాఖల వారీగా సిద్ధమవుతున్న నివేదికలు

హైదరాబాద్, జనవరి 3 రాష్ట్ర వార్షిక బడ్జెట్‌పై మందివ మొదలవుతోంది. త్వరలో ప్రిబడె&ఖుట్ కసరత్తుకు ప్రభుత్వం ఆదేశాలు రెడీ చేస్తోంది., సీఎం కేసీఆర్ ఆదేశాలతో ఆర్థిక శాఖ ఎన్నికల బడ్జెట్ రూపకల్పనకు సమాయత్తమవుతోంది. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఇచ్చే ఆర్థికపరమైన సాయాలు, ఇతర అంశాలపై ఫిబ్రవరి 1న స్పష్టత రానుంది. అయితే కేంద్ర వనరులు, గ్రాంట్లు, సాయాలపై ఆధారపడకుండా సొంత వనరుల ఆదాయంపైనే సర్కార్ దృష్టిసారించి బడ్జెట్ పద్దులను, బడ్జెట్ సరిమాణాన్ని పెంచుకోవాలని భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా శాఖల వారీగా విస్తృత కార్యాచరణ మొదలైంది. ఈ ఏడాదిలో శాసనసభా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కొత్త పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు భారీగా నిధులను కేటాయించేలా సీఎం కేసీఆర్ ఆర్థిక శాఖను ఆదేశించినట్లు తెలిసింది. పన్నులు, పన్నేతర ఆదాయాలపై 20శాతంమేర అంచనాలను పెంచుకునేందుకు కీలక కార్యాచరణ ముమ్మరం చేసింది.

వచ్చే ఆర్థిక ఏడాది అంటే 2023-24లో సంక్షేమ పథకాలకు భారీగా వ్యయాలు, అందుకు అనుగుణంగా కేటాయింపులు చేయాల్సి ఉంది. రైతుబంధు, ఆసరా పింఛన్లు, దళితబంధు, రైతుబీమా, విద్యుత్ సబ్సిడీలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, కేసీఆర్ కిట్, షాదీ ముకారఖ్, కళ్యాణక్ష్మి, కొత్త ఇంటి పథకంతోపాటు ఇతర అనేక పథకాలకు భారీగా నిధుల సమన్వయం, సర్దుబాటు తప్పనిసరి కానుంది. ఎన్నికల ఏడాదిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తప్పనిసరి కావడంతో డిసెంబర్ రాబడుల ఆధారంగా ప్రభుత్వం అంచనాలను రూపొందించుకుంటోంది.

వీటి ఆధారంగానే బడ్జెట్ కూర్పు దిశగా ప్రభుత్వం సమాయత్తమ?వుతోంది. ప్రస్తుత ఆర్థిక ఏడాది చివరి త్రైమాసికానికి చేరడంతో రాష్ట్ర రాబడులు, అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో సమీక్షించనుంది. బడ్జెట్ కూర్పుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం తాజా బడ్జెట్‌ను సమీక్షించుకోనున్నది. శాఖల వారీగా ఇప్పటి వరకు నిధుల వ్యయం, ఇంకా పెండింగ్‌లు, పథకాల వారీగా కావాల్సిన మొత్తాలు, ఈ ఆర్థిక ఏడాది చివరకు ఇంకా ఎంత మొత్తం తప్పనిసరి పథకాలు, వ్యయాలు ఖర్చులు ఉన్నాయనే కోణంలో సమగ్రంగా సమీక్షించనుంది.

దేశవ్యాప్తంగా పన్నుల వసూళ్లు భేషుగ్గా ఆన్నా కేంద్ర కావాలనే రాష్ట్రానికి రావలసిన నిధుల్లో భారీగా కోత విధించింది. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన పన్నుల వాటాలో 80శాతం తగ్గిందని ఆర్థికశాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రాష్ట్రానికి రావలసిన గ్రాంట్ల మొత్తంలో తగ్గుదల భారీగా ఉందని సమాచారం. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇప్పటివరకు వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధులు 20శాతానికి మించలేదు. అక్టోబర్ నాటికి కేంద్రంనుంచి రావాల్సిన నిధుల్లో పన్నుల వాటా, గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లు రూ.59వేల కోట్లు అంచనా వేసుకోగా, కేవలం రూ.11వేల కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. ఏడు నెలల్లో కేంద్ర పన్నుల వాటాకింద రూ.5911కోట్లు, ఇక గ్రాంట్ ఇన్ ఎయిడ్ నిధులు రూ.41వేల కోట్లు అంచనాకుగానూ రూ.5592కోట్లు మాత్రమే వచ్చాయి.

కేంద్ర ప్రభుత్వంనుంచి రావాల్సిన గ్రాంట్లలో కోతలు, సెస్సుల పేరుతో ఎగవేతలు, జీఎస్టీ బకాయిలు, పెండింగ్ బకాయిలను విడుదల చేయడంలో కేంద్ర వైఖరి కారణంగా రాష్ట్ర ఖజానాకు తీరని నష్టం కల్గుతోంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ అంచనాలు గతి తప్పుతున్నాయి. ఇలా రకరకాలుగా బడ్జెట్‌లో నిర్దేశించుకున్న రాబడులు, ఆదాయాలపై రూ. 50వేల కోట్లు లోటు ఏర్పడనుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ ఏడాది 80 శాతం మేర రాష్ట్రానికి రావలసిన నిధులు తగ్గాయని సీఎం కేసీఆర్‌కు ఆర్థిక శాఖ ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. అన్ని రకాల పెండింగ్ నిధులు కలుపుకుని ఈ ఏడాదికి కేంద్రం నుంచి ఇంకా రూ.35 వేల కోట్లు తెలంగాణ రావాల్సి ఉందని ఆర్థికవేత్తలు అంచనా వేశారు.

ఎఫ్ఆర్‌బీఎం పరిమితులను సకాలంలో ఇవ్వకపోవడం, అప్పుల పరిమితుల్లో కోతలు విధించడం వంటి వాటితోపాటు, కొత్త కొత్త చట్టాలతో షరతులు విధించి వాటిని అమలు చేస్తేనే అప్పుల పరిమితిని పెంచుతామని బహిరంగ బెదిరింపులకు కేంద్రం దిగుతోంది. ఇలా ఈ ఏడాదిలో ఎఫ్ఆర్‌బీఎంలో కోతలు విధించకుండా ఉండి ఉంటే రాష్ట్ర ఆదాయం మరింతగా పెరిగి, దాదాపు 22శాతం వృద్ధిరేటు నమోదయ్యేదని ఆర్థిక వర్గాలు భావిస్తున్నాయి. గొప్పలు చెప్పుకుంటున్న మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంనుంచి కేంద్ర ప్రాయోజిత పథకాల రూపంలో గత 8 సంవత్సరాల్లో రాష్ట్రానికి రూ.47,312 కోట్లు నిధులు మాత్రమే తెలంగాణకు అందినట్లు లెక్కలు ధృవీకరిస్తున్నాయి.

కొత్త లబ్దిదారులతో మరింత భారం?

రైతు రుణమాఫీ, రైతుబంధులలో కొత్త లబ్దిదారులతో పాటు కొత్తగా సామాజిక పింఛన్ల పెంపుతో ఖజానాపై మరింత భారం పడనుంది. ఇప్పటివరకు లోటు ప్రభావం పడకుండా నెట్టుకొచ్చిన ప్రభుత్వానికి తాజా విపత్కర పరిస్థితిని ధీటుగా ఎదుర్కొనేందుకు నిధుల సమీకరణ, అత్యవసర వ్యయాలు, వడ్డీలు, రుణాల రీపేమెంట్ వంటివి అతిపెద్ద సవాలుగా మారాయి. ఇప్పటికే కార్పొరేషన్ల పేరుతో చేసిన గ్యారంటీ అప్పులను నిలిపివేయగా తుది దశలో ఉన్న ప్రాజెక్టులు, ఇతర అవసరాలకు నిధుల సమన్వయం రాష్ట్ర ప్రభుత్వానికి కత్తిమీద సాముగా మారింది. ఇంతటి విషమ సమయంలో ప్రజలపై భారం మోపకుండా, కొత్త పన్నులు వేయకుండా సంపద పెంచి సరికొత్త రీతిలో ఆర్థిక సర్దుబాటు దిశగా కార్యాచరణ చేస్తోంది. కేంద్రం వద్ద ఉన్న పెండింగ్ జీఎస్టీ బకాయిలు, జీఎస్టీ రిజిస్ట్రేషన్ల పేరుతో ఏపీకి తరలిన నిధులు, ఇతర ఆదాయాలపై త్వరలో జాతీయ స్థాయిలో వినిపించేలా కార్యాచరణ రూపొందించుకుంటోంది.

భారీ అంచనాలు..

2022-23 ఆర్థిక యేడాదిలో రూ. 1.33 లక్షల కోట్ల ఆదాయాన్ని పన్నుల రూపంలో పొందేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు అన్ని సొంత వనరుల రాబడి శాఖలకు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. జీఎస్టీ, అమ్మకం పన్ను, స్టాంపులు-రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, ఇతర ఆదాయాల పై సర్కార్ ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో ఆయా శాఖల రాబడిపై ఈ ఆర్థిక యేడాదిలో నెలవారీ సమీక్షలకు సీఎం కేసీఆర్ ఆదేశించారు. అంచనాల చేరికలో ఇబ్బందులు పడుతున్న సొంత వనరుల రాబడి శాఖల్లో పురోగతిని పరిశీలించి ఎప్పటికప్పుడు వేగవంతంగా ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇక మరో కీలక వనరుగా ఉన్న పన్నేతర రాబడులను కూడా ఈ ఏడాది రూ. 7వేల కోట్లనుంచి రూ. 25442కోట్లకు పెంచుకున్నారు. ఇందులో భూముల అమ్మకం ద్వారా రూ. 15500కోట్లను ప్రతిపాదించారు. కేంద్ర పన్నుల వాటా, ఇతర సాయాల్లో రూ. 59,396కోట్లను అంచనా వేసుకోగా ఈ సాయం అందే పరిస్థితి ఆశాజనకంగా లేదని సమాచారం.

తాజాగా ప్రణాళికేతర వ్యయాన్ని వీలైనంతగా తగ్గించుకోవాలని చూస్తోంది. రెవెన్యూ ఖర్చులతో ఉండే ప్రణాళికేతర వ్యయాన్ని వీలైనంతగా తగ్గించుకోవాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు వెళ్లాయి. ప్రణాళికేతర వ్యయాల్లో భారీగా ఉద్యోగులు వేతనాలు, ఫించన్లు, పీఆర్సీ పరిహారాలు వంటివి ఉన్నాయి. ప్రతీనెలా దాదాపు వివిధ మార్గాల్లో రూ. 10వేల కోట్ల రాబడి ఖజానాకు చేరుతుండగా ఖర్చు రూ. 12వేల కోట్లుగా ఉంటోంది. ఈ నేపథ్యంలో రూ. 2 వేల కోట్ల నిధులకు కష్టంగా ఉంటోంది. ఈ వ్యత్యాసాన్ని సర్దుబాటు చేయడం ఆర్థికశాఖకు కష్టంగా మారింది.

ఈ నెల 18 నుండి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం

మెదక్, జనవరి 2 నేటినిజం ప్రతినిధి):అంధత్వంతో బాధపడుతూ రంగుల ప్రపంచాన్ని ఆస్వాదించలేని ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18 నుండి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నదని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి టి.హరీష్ రావు అన్నారు. సర్వేంద్రియం నయనం ప్రధానం అన్న దృక్పథంతో గత విడత మాదిరే ఈ రెండవ విడతలో కూడా రాష్ట్రంలోని కోటిన్నర మందికి ప్రయోజనం చేకూర్చాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయుటలో ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై అంకిత భావంతో పనిచేయాలని కోరారు. మంగళవారం నల్గొండ జిల్లా నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, పంచాయత్ రాజ్, మునిసిపల్ అధికారులు, వైద్యాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 18 నుండి వంద రోజులలో కంటి చూపుతో బాధపడుచున్న వారికి వైద్య పరీక్షలు చేయుటకు గతంలో 827 బృందాలు ఏర్పాటు చేయగా నేడు 1500 బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నరు. బృందాలు షెడ్యూల్ ప్రకారం గ్రామాలు, మునిసిపల్ వార్డులలో ఏర్పాటు చేసిన శిబిరాలలో సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వెంటనే రీడింగ్ అద్దాలు, ప్రిస్క్రిప్షన్ రాసిన వారికి మాసం లోగా సంబంధిత పి హెచ్.సి.ల ద్వారా అద్దాలు అందజేస్తామన్నారు. తెలంగాణలోనే నాణ్యమైన కళ్ళ జోళ్లను తయారు చేసి 30 లక్షల రీడింగ్ అద్దాలు, 20 లక్షల ప్రిస్క్రిప్షన్ అద్దాలు అందజేయుటకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఆప్టోమెట్రిస్ట్ లకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చామన్నారు. శిబిరంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా షామియానా, మంచినీరు,ఫర్నీచర్ ఏర్పాటు చేయాలని ఇందుకోసం ప్రతి రోజు వేయి రూపాయలు, బృందం సభ్యులకు రోజు 1500 రూపాయల చొప్పున డి.ఏ. అందజేయడంతో పాటు వాహనాలు సమకూరుస్తున్నామని అన్నారు. ఏ గ్రామంలో, ఏ వార్డులో ఏ రోజు శిబిరం ఏర్పాటు చేస్తున్నారో అని సర్పంచులు, ఏం.పి .టి.సి.లు, మెప్మా, స్వయం సహాయకబృందాలు, కౌన్సిలర్లు, ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ నెల 12 లోగా మండల పరిషద్ కార్యాలయంలో, మునిసిపాలిటీల స్థాయిలో ప్రజాప్రతిధులతో, జిల్లా స్థాయిలో స్థానిక మంత్రివర్యులతో కలిసి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, జెడ్.పి చైర్మన్ తదితర ప్రజాప్రతినిధులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని పకడ్బందీగా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల పర్యవేక్షణకు రాష్ట్ర స్థాయిలో 10 క్వాలిటీ కంట్రోల్ బృందాలను, జిల్లాలో ఒక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మేడ్చల్ జిల్లా నుండి మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్. హరీష్ మాట్లాడుతూ ఈ నెల 18 నుండి చేపట్టనున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు 40 బృందాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రికి వివరించారు. ఇందులో 35 గ్రామీణ ప్రాంతాలలో కాగా , 5 పట్టణ ప్రాంతాలలో ఏర్పాటు చేయడంతో పాటు మరో 5 బృందాలను బఫర్ లో అదనంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాగా ఒక్కో బృందంలో ఒక ఆప్టోమెట్రిస్ట్, ఒక వైద్యాధికారి, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, ఇద్దరు ఏ.యెన్.ఎం.లు, ఇద్దరు సూపర్ వైజర్లు, ముగ్గురు ఆశా వర్కర్లు ఉంటారని ఆమె తెలిపారు. జిల్లా జనాభా 8,85,519 మందిగా అంచనా వేశామని అందులో గ్రామీణ ప్రాంత జనాభా 7,39,444 కాగా పట్టణ జనాభా 1,20,075 అని అందులో 55 శాతం అనగా 4,72,802 మందికి కంటి పరీక్షలు నిర్వహించుటకు 469 గ్రామ పంచాయతీలు, నాలుగు మున్సిపాలిటీ లోని వార్డులలో ఈ నెల 18 నుండి వంద పనిదినాలు శిబిరాలు ఏర్పాటు చేయుటకు గ్రామ, వార్డు వారీగా షెడ్యూల్ రూపొందించామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు,జగదీశ్వర్ రెడ్డి, సి.ఎస్. సోమేశ్ కుమార్, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, శ్వేతా మహంతి, వైద్య సంచాలకులు శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జిల్లా పరిషద్ వైస్ చైర్ పర్సన్ లావణ్య రెడ్డి, జిల్లా వైద్యాధికారి చందు నాయక్, జిల్లా పరిషద్ సీఈఓ శైలేష్ డిఆర్ డిఓ శ్రీనివాస్, డి.పి .ఓ. రాజేంద్రప్రసాద్, మునిసిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణ మూర్తి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

పాఠశాల గేటు డైనింగ్ హాల్ షెడ్యూ ప్రారంబించిన మేయర్

ఖమ్మం, జనవరి 3 (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 14వ డివిజన్ కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాల నందు పాఠశాలకు గేటు మరియు డైనింగ్ హాల్ షెడ్యూలు ప్రారంభోత్సవానికి ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మంగళవారం సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఈశాన్యంలో గేటు మరియు డైనింగ్ హాల్ను ప్రారంభించుకోవడం అలా సంతోషకరమని అన్నారు. పాఠశాలకు గేటును ఏర్పాటు దాతలు గోవిందు మరియు డైనింగ్ హాల్ షెడ్డు దాత బిక్షం, ఎంతో పెద్దమనసు చేసుకొని, పాఠశాల అభివృద్ధికి పోటీ పడి దాతలు ముందు కు రావటం చాలా సంతోషకరం, విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్ట్, టై, లను అందించిన శ్రీను, రహీమ్ ను మేయర్ అభినందించారు. ఈ పాఠశాల అభివృద్ధికి మన ఊరు మనబడి కార్యక్రమంలో మరింతగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.

అన్ని దానాలను కెల్లా విద్యా దానం గొప్పది. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పాఠశాల అభివృద్ధి కొరకు సహకరిస్తున్న 14, 15 డివిజన్ పెద్దమనుషుల అందరికీ ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, స్థానిక కార్పొరేటర్ కూరాకుల వలరాజు, 15వ డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణ సైదుబాబు, మల్లెల వెంకటేశ్వర్లు, స్కూల్ హెడ్మాస్టర్, ఎస్ఎంసి చైర్మన్లు శ్రీనివాస్, కనకయ్య, ఏరాబోయిన గోవిందరావు, చేతుల నాగేశ్వరరావు మాజీ కార్పొరేటర్, పగడాల మల్లేష్, కర్రి కృష్ణ, సత్తి, గోపాల్, మొర్రిమేకల కోటయ్య, రామనాథం, హేమంతరావు, బొమ్మగంటి లక్ష్మి నరసయ్య, శేషయ్య, వెంకటయ్య, ఉపేందర్, జాన్ రెడ్డి, వెంకటేష్ ,శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ప్రస్తుతం 2,582 యాక్టివ్ కేసులు.. స్థిరంగా కొనసాగుతున్న వైరస్ వ్యాప్తి..

న్యూఢిల్లీ, జనవరి 3: దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి పూర్తిగా అదుపులోనే ఉంది. గత కొన్ని రోజులుగా కొత్త కేసుల్లో హెచ్చు తగ్గులు కనిపిస్తున్నప్పటికీ.. స్థిరంగా కొనసాగుతున్నాయి. గత 24 గంటల్లో 1,51,186 కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు చేయగా.. 134 మందికి వైరస్ పాజిటివ్‌గా తేలినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.

దీంతో మొత్తం కేసుల సంఖ్య 4,46,78,956కి చేరింది. ప్రస్తుతం దేశంలో 2,582 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గత 24 గంటల్లో ఇద్దరు మృతి చెందగా.. మొత్తం మరణాల సంఖ్య 5,30,707కి చేరింది.

ఇప్పటివరకు నమోదైన మొత్తం పాజిటివ్ కేసుల్లో 0.01 కేసులు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయని వెల్లడించింది. రికవరీ రేటు 98.80 శాతంగా, మరణాలు 1.19 శాతంగా ఉన్నాయని పేర్కొంది.

దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 220.11 కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.

అయ్యప్ప స్వామి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

హైదరాబాద్, జనవరి 3:అంబర్‌పేట డివిజన్ ఓవైసీనగర్‌లో స్థానిక అయ్యప్ప మాలధారుల ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భిక్ష వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ?అయ్యప్ప స్వామి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

చేదు జ్ఞాపకాలతో 2022కి వీడ్కోలు పలికిన ప్రజలు భవిష్యత్‌పై ఆశావాహ దృక్పథంతో నూతన 2023 సంవత్సరానికి స్వాగతం పలికారు. కరోనా నేపథ్యంలో గతంలో వేడుకలకు దూరంగా ఉన్న ప్రజలు ఈ సంవత్సరం విందులు.. వినోదాలు.. ఆటలు.. పాటలు.. నడుమ చిన్నా పెద్ద అందరూ సంబురాలు జరుపుకొంటూ కొత్త ఆశలతో నూతన ఏడాదిలోకి అడుగులు వేశారు. కొత్త ఏడాదికి ఆదివారం ఘనంగా స్వాగతం పలికారు. అంబర్‌పేట నియోజకవర్గంలోని దేవాలయాలన్నీ భక్తులతో రద్దీగా మారాయి. ప్రజలు ఉదయాన్నే నిద్రలేచి దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు. కొత్త సంవత్సరం తమకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉండాలని ప్రార్థనలు చేశారు.

నియోజకవర్గంలోని అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట, గోల్నాక, నల్లకుంట, కాచిగూడ తదితర ప్రాంతాలలో తెల్లవారు జామునే మహిళలు నిద్రలేచి ఇంటి ముందు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగు రంగుల ముగ్గులను వేశారు. కొత్త ఏడాదిని ఆహ్వానిస్తూ కేక్‌లు కట్ చేశారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను పలువురు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీఆర్ఎస్ సీనియర్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డిని బ్రహ్మకుమారీస్ సభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆర్యవైశ్య సంఘం నల్లకుంట అధ్యక్షుడు లింగా ప్రకాశ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక సురభి గ్రాండ్‌లో ఆవిష్కరించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త ముఖ్య అతిథులుగా ్గుప్త తదితరులు పాల్గొన్నారు. హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో సెక్రటరి గజవాడ అంజన్‌కుమార్, కోశాధికారి పుప్పల శివకుమార్‌గుప్త, సభ్యులు ఎర్రం శ్రీనివాస్, జయరాం క